


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి : 04 సంచిక : 514 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ 06- మార్చి, 2025 పేజీలు : 16 వెల రూ.6/



# ఎస్సీ వర్గీకరణ.. బీసీ రిజర్వేషన్ల పెంపు!

- నేడు క్యాబినెట్ భేటీలో చర్చ
- అసెంబ్లీలో బిల్లులు.. ఢిల్లీకి అఖిలపక్షం
- 42 శాతం కోటా కోసం
- రాజ్యాంగ సవరణ అవకాశాలపై చర్చ
- రేషన్‌కార్డులు, ఫ్యూచర్ సిటీ అథారిటీ,
- అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలపై కూడా..
- కొత్త మద్యం బ్రాండ్ల ధరల పెంపుపైనా!
- యాదగిరిగుట్టకు ప్రత్యేక పాలక మండలి ఏర్పాటు అంశంపైనా నిర్ణయం

హైదరాబాద్, మార్చి 5 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్లపై గురువారం మధ్యాహ్నం సచివాలయంలో జరగనున్న క్యాబినెట్ సమావేశంలో చర్చించనున్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలు, విద్య, ఉద్యోగాల్లో 42్న రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో ఇందుకు సంబంధించిన రెండు బిల్లులను అసెంబ్లీలో ప్రవేశపెట్టి చట్టంగా చేయాలని భావిస్తోంది. అదే విధంగా ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఈ రెండు అంశాలపైనా చర్చించి, వాటిని ఆమోదించనున్నారు. అదే విధంగా బీసీ రిజర్వేషన్ల అమలు కోసం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లడం, 42్న రిజర్వేషన్ అమలు అంశాన్ని రాజ్యాంగంలోని షెడ్యూల్ 9లో చేర్చేందుకు ఉన్న అవకాశాలు, కేంద్రంతో చర్చలు మొదలైన వాటిని క్యాబినెట్ భేటీలో చర్చకు తీసుకోనున్నట్లు తెలిసింది. వీటితో పాటు కొత్త రేషన్‌కార్డులు, హెచ్‌ఎండీఏ తరహాలో ఫ్యూచర్ సిటీ డెవల్‌పమెంట్ అథారిటీ ఏర్పాటు, భూభారతి విధివిధానాలు, అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణ తదితర అంశాలపైనా చర్చించనున్నారు.

‘సీతారామ’తో ఖమ్మం జిల్లా

## సస్యశ్యామలం

- రైతులు భూమిలిస్తేనే ప్రాజెక్టులు పూర్తవుతాయి
- అందరి సహకారంతోనే అభివృద్ధి: మంత్రి తుమ్మల
- రాజీవ్ లింక్ కెనాల్‌లోకి గోదావరి జలాల విడుదల



జూలూరుపాడు/ఏన్కూరు/ఖమ్మం, మార్చి 5 సీతారామ ఎత్తిపోతల పథకంతో ఖమ్మం జిల్లా సస్యశ్యామలం కానుందని, రెండు, మూడేళ్లలో దశలవారీగా పది లక్షల ఎకరాలకు నీరందిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి రైతులు భూములు ఇస్తేనే ప్రాజెక్టులు సత్వరం పూర్తవుతాయని అభిప్రాయపడ్డారు. అందరి సహకారం ఉంటేనే అభివృద్ధి

వైద్యులు సమయపాలన

## పాటించాల్సిందే

గైర్హాజరైతే కఠిన చర్యలు తప్పవు: మంత్రి దామోదర

హైదరాబాద్, మార్చి 5 : దాక్టర్లు, వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాల్సిందేనని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హెచ్చరించారు. ఆశ వర్కర్ల





భూములమ్మితేగాని

## ప్రభుత్వాన్ని నడపలేరు

**ఊసరవెల్లికంటే వేగంగా రేవంత్ మాటమార్చారు: కేటీఆర్**

హైదరాబాద్, మార్చి 5 : భూములు అమ్మితేగాని ప్రభుత్వాన్ని నడపలేని స్థితికి తెలంగాణను తెచ్చారని, రూ.30 వేల కోట్ల నిధుల సమీకరణకోసం హైదరాబాద్‌లోని విలువైన భూములను అతి తక్కువ ధరకు అమ్మేందుకు ప్రయత్నిస్తున్నారని

## భానుడి భగభగలు

మహబూబాబాద్ జిల్లా గార్లలో 39.3 డిగ్రీలు



## బీజేపీదే గెలుపు

కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం కైవసం
రెండో ప్రాధాన్య ఓట్లతో గెలిచిన అంజిరెడ్డికాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌పై 5,500 ఓట్ల ఆధిక్యం
మూడో స్థానంతో నిష్క్రమించిన ప్రసన్న హరికృష్ణ
54 మందిని ఎలిమినేట్ చేసినా రాని కోటా ఓటు
ఆధిక్యంలో ఉన్న అంజిరెడ్డిని విజేతగా ప్రకటన
రెండు స్థానాల్లో గెలుపుతో పెరిగిన కమలం పట్టు
సిటింగ్ స్థానం చేజారడంతో కాంగ్రెస్‌కు నిరాశ
రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగాం
మా బాధ్యత మరింత పెరిగింది: కిషన్‌రెడ్డి



బీఆర్ఎస్ వల్లే గోదావరి

## బేసిన్‌లో ఇబ్బందులు



- కృష్ణా జలాల్లో జరిగిన అన్యాయాన్ని సవరిస్తున్నాం
- హరీశ్‌రావు తప్పుడు ప్రకటనలు చేస్తున్నారు: ఉత్తమ్

## హస్తినలో తెలంగాణ శోభ

‘వివిధ కా అమృత్ మహోత్సవ్’లో రాష్ట్ర స్టాళ్లు
హాజరైన రాష్ట్రపతి, గవర్నర్, ఉప ముఖ్యమంత్రి



# 'సీతారామ'తో ఖమ్మం జిల్లా సస్యశ్యామలం



**జూలూరుపాడు/ఏన్కూరు/ఖమ్మం, మార్చి 5 :** సీతారామ ఎత్తిపోతల పథకంతో ఖమ్మం జిల్లా సస్యశ్యామలం కానుందని, రెండు, మూడేళ్లలో దశలవారీగా పది లక్షల ఎకరాలకు నీరందిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి రైతులు భూములు ఇస్తేనే ప్రాజెక్టులు సత్వరం పూర్తవుతాయని అభిప్రాయపడ్డారు. అందరి సహకారం ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. నాటి ఎన్టీఆర్ నుంచి నేటి రేవంత్‌రెడ్డి వరకు నలుగురు ముఖ్యమంత్రుల వద్ద మంత్రిగా పనిచేసే అవకాశాన్ని ఖమ్మం జిల్లా ప్రజలు తనకు కల్పించారన్నారు. ఖమ్మం జిల్లాలోని జూలూరుపాడు మండలం వినోభానగర్ వద్ద సీతారామ ప్రధాన కాల్వ ద్వారా వచ్చిన గోదావరి జలాలను బుధవారం రాత్రి రాజీవ్ లింక్ కెనాల్‌కు మంత్రి తుమ్మల అనుసంధానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఏన్కూరు లింక్‌కెనాల్ ద్వారా గోదావరి జలాలను సాగర్ కాలవకు అనుసంధానం చేయవచ్చని సీఎం రేవంత్‌రెడ్డికి చెప్పిన వెంటనే.. ఆయన స్పందించి నిధులు మంజూరు చేశారన్నారు. ఖమ్మం జిల్లా ప్రజలు ఇచ్చిన అవకాశంతో 43ఏళ్లుగా ఉమ్మడి జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశానన్నారు. తనపై ఉన్న నమ్మకంతోనే రాజీవ్‌కెనాల్‌కు రైతులు భూములు ఇచ్చారని, తద్వారానే గోదావరి జలాలను కృష్ణా ఆయకట్టుకు తీసుకురాగలిగామని తెలిపారు. త్వరలో కొత్తగూడేనికి ఎయిర్‌పోర్టు మంజూరు కాబోతుందన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు తక్కువ కేటాయింపులు జరిగాయని, రెండు రాష్ట్రాల సమన్వయంతోనే ఈ వివాదానికి పరిష్కారం లభిస్తుందన్నారు.

కృష్ణమ్మ చెంతకు గోదావరి జలాలు

సాగర్ ఆయకట్టును స్థిరీకరించాలన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కల ఎట్టకేలకు నెరవేరింది. గోదావరి, కృష్ణా జలాల అనుసంధానానికి ఏన్కూరు లింక్‌కెనాల్ వేదికగా నిలిచింది. ఈనెల 3న ఉదయం 10గంటలకు భద్రాద్రి జిల్లా అశ్వాపురం మండలం బీజీ కొత్తూరునుంచి సీతారామ ప్రాజెక్టు మొదటి లిఫ్టు ద్వారా గోదావరి జలాల ఎత్తిపోతలు ప్రారంభించారు. ఆ నీళ్లు 40కి.మీ ప్రయాణించి ములకలపల్లి మండలం పూసుగూడెం వద్ద ఉన్న రెండో లిఫ్టు వద్దకు చేరుకున్నాయి. అక్కడ సీతారామ రెండో లిఫ్టు ద్వారా ఎత్తిపోసి కమలాపురం లిఫ్టుకు చేర్చారు. అక్కడ నుంచి 57కి.మీ ప్రయాణించి సీతారామ ప్రాజక్టు కెనాల్ 100వ కిలోమీటర్ పాయింట్‌కు చేరుకున్నాయి. అక్కడ రాజీవ్ కెనాల్‌కు అనుసంధానించారు. ఆ కాల్వలో 8.6కి.మీ ప్రయాణించిన గోదావరి జలాలు.. ఎట్టకేలకు సాగర్ ఎడమకాల్వకు చేరుకున్నాయి.

# వైద్యులు సమయపాలన పాటించాల్సిందే

### గైర్హాజరైతే కఠిన చర్యలు తప్పవు: మంత్రి దామోదర

హైదరాబాద్, మార్చి 5 : డాక్టర్లు, వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాల్సిందేనని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హెచ్చరించారు. ఆశ వర్కర్ల నుంచి వైద్య కళాశాలల ప్రిన్సిపాళ్ల వరకూ ఎవరి విధులను వారు సక్రమంగా చేయాల్సిందేనన్నారు. డ్యూటీలకు గైర్హాజరైతే కఠిన చర్యలు తప్పవని చెప్పారు. బుధవారం ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. సిబ్బంది సమయపాలన, ఆస్పత్రుల్లో పరికరాల నిర్వాహణ, అవయవదానం తదితర అంశాలపై చర్చించారు. ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జడ్ చొంగ్తు, కమిషనర్ ఆర్వీ కర్ణన్, టీజీఎంఎస్ఐడీసీ మేనేజింగ్ డైరెక్టర్ హేమంత్, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నరేంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకాన్ని పెంచేలా వైద్య సిబ్బంది పనిచేయాలన్నారు. గాంధీ ఆస్పత్రిలో సయితం ముందస్తు సమాచారం ఇవ్వకుండా డాక్టర్లు గైర్హాజరవుతున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. డాక్టర్లు బాధ్యతగా ఉంటేనే సిబ్బంది కూడా బాధ్యతగా ఉంటారన్నారు. ఆస్పత్రులలో ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని చెప్పారు.

# హస్తినలో తెలంగాణ శోభ

### 'వివిధ కా అమృత్ మహోత్సవ్'లో రాష్ట్ర స్టాళ్లు

### హాజరైన రాష్ట్రపతి, గవర్నర్, ఉప ముఖ్యమంత్రి

న్యూఢిల్లీ/సిరిసిల్ల, మార్చి 5 : హస్తినలో తెలంగాణ శోభ వెల్లివిరిసింది. బుధవారం రాష్ట్రపతి భవన్‌లో వివిధ కా అమృత్ మహోత్సవ్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము అన్ని రాష్ట్రాల స్టాళ్లను సందర్శించారు. తెలంగాణ స్టాళ్లకు విచ్చేసిన రాష్ట్రపతిని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క సాదరంగా ఆహ్వానించారు. తెలంగాణ చేనేత కళాకారుల పనితనాన్ని, చేతివృత్తుల ప్రాముఖ్యతను వివరించారు. అగ్గిపెట్టెలో పట్టేవిధంగా చేతితో చీర నేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన నేత కళాకారుడు యెల్ది హరిప్రసాద్ పనితీరును రాష్ట్రపతి ప్రముఖంగా ప్రశంసించి, నేసే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 9 వరకు ఉత్సవాలు జరగనున్నాయి. ఇందులో రాష్ట్రానికి చెందిన పద్మశ్రీ పురస్కార గ్రహీతలు గజం అంజయ్య, గజం గోవర్ధన్‌లు సహా 20 మంది వివిధ ప్రాంతాల ప్రముఖ చేనేత కార్మికులు, 20 మంది హస్తకళా నిపుణులు స్టాళ్లు ఏర్పాటు చేశారు.

# ఎస్సీ వర్గీకరణ.. బీసీ రిజర్వేషన్ల పెంపు!

ష్టాత్మకంగా చేపట్టిన ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్లపై గురువారం మధ్యాహ్నం సచివాలయంలో జరగనున్న క్యాబినెట్ సమావేశంలో చర్చించనున్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలు, విద్య, ఉద్యోగాల్లో 42% రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో ఇందుకు సంబంధించిన రెండు బిల్లులను అసెంబ్లీలో ప్రవేశపెట్టి చట్టంగా చేయాలని భావిస్తోంది. అదే విధంగా ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఈ రెండు అంశాలపైనా చర్చించి, వాటిని ఆమోదించనున్నారు. అదే విధంగా బీసీ రిజర్వేషన్ల అమలు కోసం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లడం, 42% రిజర్వేషన్ అమలు అంశాన్ని రాజ్యాంగంలోని షెడ్యూల్ 9లో చేర్చేందుకు ఉన్న అవకాశాలు, కేంద్రంతో చర్చలు మొదలైన వాటిని క్యాబినెట్ భేటీలో చర్చకు తీసుకోనున్నట్లు తెలిసింది. వీటితో పాటు కొత్త రేషన్‌కార్డులు, హెచ్ఎండీఏ తరహాలో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటు, భూభారతి విధివిధానాలు, అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణ తదితర అంశాలపైనా చర్చించనున్నారు. రాష్ట్రంలో కొత్త మద్యం బ్రాండ్ల విక్రయానికి ప్రభుత్వం అనుమతినిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దేశీ, విదేశీ కంపెనీల నుంచి వచ్చే కొత్త బ్రాండ్లు, ఇప్పటికే ఉన్న బ్రాండ్ల ధరల పెంపు అంశంపైనా క్యాబినెట్‌లో చర్చించే అవకాశాలున్నట్టు సమాచారం. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి ప్రధానమంత్రి మోదీతోపాటు పలువురు కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అయ్యారు. ఆ విషయాలను కూడా మంత్రివర్గ సమావేశంలో మంత్రులతో సీఎం మాట్లాడే



అవకాశం ఉంది. ఇసుక సరఫరాకు సంబంధించి ఇప్పటికే సీఎం రేవంత్.. అ?ధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఇసుక సరఫరా, ఇసుక ధరలపై ఒక నిర్ణయం తీసుకోనున్నట్టు సమాచారం. కృష్ణా, గోదావరి జలాల పంపిణీ, ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం తదితర 35 అంశాలపై క్యాబినెట్ చర్చించనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

**యాదగిరిగుట్టకు పాలక మండలి**

యాదగిరిగుట్ట లక్ష్మీనర్సింహస్వామి ఆలయానికి.. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు తరహాలో ప్రత్యేక పాలక మండలి ఏర్పాటు కానున్నట్లు సమాచారం. బోర్డులో చైర్మన్, 13 మంది సభ్యులు ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ అంశంపై క్యాబినెట్‌లో చర్చించి, ఆమోదించనున్నట్టు తెలిసింది.

# భూములమ్మితేగాని ప్రభుత్వాన్ని నడపలేరు

### ఊసరవెల్లికంటే వేగంగా రేవంత్ మాటమార్చారు: కేటీఆర్

హైదరాబాద్, మార్చి 5 భూములు అమ్మితేగాని ప్రభుత్వాన్ని నడపలేని స్థితికి తెలంగాణను తెచ్చారని, రూ.30 వేల కోట్ల నిధుల సమీకరణకోసం హైదరాబాద్‌లోని విలువైన భూములను అతి తక్కువ ధరకు అమ్మేందుకు ప్రయత్నిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు భూములు అమ్మొద్దని చెప్పిన రేవంత్‌రెడ్డి.. ఊసరవెల్లి కంటే వేగంగా మాటమార్చి భూముల వేలానికి సిద్ధమయ్యారని బుధవారం ఎక్స్ వేదికగా ఆయన విమర్శించారు. బ్యాంకులో తనఖా పెట్టిన భూములనే వేలంవేసి అమ్ముకోవడం ప్రభుత్వ దివాలాకోరు తనానికి నిదర్శనమన్నారు. రంగారెడ్డిజిల్లా శేరిలింగపల్లి మండలం కంచగచ్చిబౌలి పరిధిలోని 400 ఎకరాల భూములను అమ్మడంలేదని అసెంబ్లీని మోసం చేసిన రేవంత్ ముక్కు నేలకురాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.హైదరాబాద్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): గోదావరి బేసిన్‌లో నీటి ఎద్దడికి బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలే కారణమని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మండిపడ్డారు. ప్రాణహిత-చేవెళ్ల పథకంలో భాగంగా తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మించి ఉంటే... 165 టీఎంసీల నీటి లభ్యత అదనంగా తెలంగాణలో ఉండేదని గుర్తు చేశారు. తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ పూర్తి చేస్తే కాంగ్రెసకు మంచి పేరు వస్తుందన్న ఆక్రోశంతో మేడిగడ్డ వద్ద బ్యారేజీ కట్టారని ఆక్షేపించారు. గాంధీభవన్‌లో బుధవారం మీడియాతో చిట్‌చాట్‌గా ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఏపీకి 811 టీఎంసీల కృష్ణా జలాల కేటాయింపులు ఉండగా... 2015 జూన్‌లో



తెలంగాణకు 299 టీఎంసీలు చాలని ఒప్పందం చేసుకున్నది బీఆర్ఎస్ పార్టీయేనని మండిపడ్డారు. కృష్ణా బేసిన్‌లో ప్రాజెక్టులు పూర్తి చేయకుండా నిర్లక్ష్యం వహించిందని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలో కృష్ణా జలాల్లో జరిగిన అన్యాయాన్ని సవరించడానికి ఇప్పుడు తాము కృషి చేస్తున్నామన్నారు.నీటిపారుదల రంగంలో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిన హరీశ్‌రావు.. ఇప్పుడు తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని ఆక్షేపించారు.

# బీజేపీదే గెలుపు

### మా బాధ్యత మరింత పెరిగింది: కిషన్‌రెడ్డి

కరీంనగర్, మార్చి 5 ): కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాన్ని బీజేపీ కైవసం చేసుకుంది. ఆ పార్టీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి రెండో ప్రాధాన్యఓట్లతో విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి వి.నరేందర్‌రెడ్డిపై 5,106 ఓట్ల ఆధిక్యం పొందారు. ఇదే జిల్లాలకు చెందిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాన్నీ గెలుచుకున్న బీజేపీ.. పట్టభద్రుల ఎమ్మెల్సీని కూడా దక్కించుకోవడం ద్వారా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో మరోసారి పట్టు నిరూపించుకుంది. మరోవైపు కాంగ్రెస్ పార్టీ ఈ ఓటమితో తన సిటింగ్ స్థానాన్ని కోల్పోయింది. 56 మంది అభ్యర్థులు పోటీ చేసిన కరీంనగర్ పట్టభద్రుల స్థానంలో బీజేపీ అభ్యర్థి సి.అంజిరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి వి.నరేందర్‌రెడ్డి, బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ మధ్య పోటీ హోరాహోరీగా సాగింది. తొలి ప్రాధాన్యఓట్లలో ఎవరికీ కోటా ఓటు లభించక పోవడంతో ఎలిమినేషన్ పద్ధతిలో రెండో ప్రాధాన్య ఓట్లను లెక్కించి అభ్యర్థి గెలుపును ప్రకటించారు. ఈ స్థానానికి మొత్తం 2,52,029 ఓట్లు పోల్ కాగా, 28,686 ఓట్లు చెల్లకుండా పోయాయి. చెల్లుబాటైన 2,23,343 ఓట్లలో గెలుపు కోసం 1,11,672 ఓట్లను కోటా ఓట్లుగా నిర్ధారించారు. మొదటి ప్రాధాన్యఓట్లలో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డికి 75,675 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి 70,565 ఓట్లు, బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు 60,419 ఓట్లు వచ్చాయి. ఈ ముగ్గురికి కలిపి 2,06,659 ఓట్లు పోలవగా.. పోటీలో ఉన్న మిగతా 53 మందికి కలిపి 16,684 ఓట్లు పోలయ్యాయి. దీంతో మొదటి ప్రాధాన్య ఓట్లలో ఎవరికీ కోటా ఓటు రాకపోవడంతో రెండో ప్రాధాన్య ఓట్లను లెక్కించారు. ఈ క్రమంలో తొలి రెండు స్థానాల్లో ఉన్న అంజిరెడ్డి, నరేందర్‌రెడ్డి మినహా 54 మంది ఎలిమినేట్ అయినా కోటా ఓట్లు ఎవరికి లభించలేదు. దీంతో ఆ ఇద్దరిలో అత్యధిక ఓట్లు సాధించిన అంజిరెడ్డిని విజేతగా ప్రకటించారు. ద్వితీయ ప్రాధాన్య ఓట్ల లెక్కింపు తర్వాత అంజిరెడ్డి 98,637 ఓట్లతో ప్రథమ స్థానం పొందగా, నరేందర్‌రెడ్డి 93,531 ఓట్లతో రెండో స్థానంలో నిలిచారు. ద్వితీయ ప్రాధాన్య ఓట్ల ద్వారా అంజిరెడ్డికి అదనంగా 22,962 ఓట్లు రాగా, నరేందర్‌రెడ్డికి 22,966 ఓట్లు వచ్చాయి.

**కాంగ్రెస్ చేజారిన సిటింగ్ స్థానం..**

కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో



సిటింగ్ ఎమ్మెల్సీగా కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నేత టి.జీవన్‌రెడ్డి ఉన్నారు. ఈసారి పోటీకి ఆయన సుముఖత తెలపకపోవడంతో కాంగ్రెస్ అధిష్ఠానం అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి.నరేందర్‌రెడ్డిని బరిలోకి దింపింది. కాంగ్రెస్ టికెట్ ఆశించిన ప్రసన్న హరికృష్ణ బీఎస్పీ అభ్యర్థిగా పోటీలో నిలిచారు. అయితే మొదటి నుంచీ గెలుపుపై ధీమాతో ఉన్న కాంగ్రెసకు ఊహించని షాక్ తగిలింది. ఈ నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో 21 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు ఉన్నా, మిత్రపక్షంగా సీపీఐ మద్దతు ప్రకటించినా కాంగ్రెస్ తన సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోలేకపోయింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా ప్రచారం చేసినా ప్రయోజనం లేకుండాపోయింది. ఇదే నియోజకవర్గ పరిధిలో ఏడుగురు ఎమ్మెల్యేలు, నలుగురు ఎంపీలను కలిగి ఉన్న బీజేపీ అందరికంటే ముందుగానే అభ్యర్థిని ప్రకటించినా ఆలస్యంగా ప్రచారంలోకి దిగింది. అయినా అనూహ్యంగా పోటీ ఇచ్చి పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంతోపాటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాన్ని కూడా కైవసం చేసుకొని ఈ ప్రాంతంలో తనపట్టును మరింత పెంచుకుంది. బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో అభ్యర్థిని నిలపకపోగా.. పోలింగ్‌కు ఒకరోజు ముందు బీసీ అభ్యర్థికి ఓటు వేయాలని ఆ పార్టీ నేతలు వివిధ ప్రాంతాల్లో ప్రకటనలు చేశారు.

## చన్న కమలేశ్వరికి సీపీఐం నాయకులు ఘన నివాళి.



**అక్షర విజేత బోనకల్ :**

మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కీర్తిశేషులు చన్న నాగేశ్వరరావు సతీమణి చన్న కమలేశ్వరి దశదిన కర్మ సందర్భంగా బుధవారం కమరేశ్వరి చిత్రపటానికి సిపిఎం నాయకులు ఘన నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సీపీఐం నాయకులు చింతలచెర్వు కోటేశ్వరరావు, దొండపాటి నాగేశ్వరావు, పారా లక్ష్మీనారాయణ, మర్రి తిరుపతి రావు,బంధం శ్రీను, ఏసుపోగు బాబు,టిడిపి నాయకులు రావుట్ల సత్యనారాయణ, కరివేద పిచ్చయ్య, తదితరులు ఉన్నారు.

## చింతల నాగేద్రమ్మ కు తెదేపా నాయకుల ఘన నివాళి.



**అక్షర విజేత బోనకల్ :**

మండల పరిధిలోని చిరునోముల గ్రామానికి చెందిన తెలుగుదేశం మహిళా కార్యకర్త చింతల నాగేంద్రమ్మ (59)బుధవారం అనారోగ్యం తో మృతి చెందారు. మృతురాలికి ఒక కుమారుడు, కుమార్తె, ఉన్నారు. నాగేంద్రమ్మ మృతదేహంపై తెలుగుదేశం పార్టీ నాయకులు పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి సంతాప సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నివాళులర్పించిన వారిలో మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ, కరివేద పిచ్చయ్య మైనేని రవికుమార్, గ్రామ శాఖ అధ్యక్షుడు గొల్లపల్లి నాగ మల్లేశ్వరరావు ,గ్రామ నాయకులు రావురి నరేష్, రావూరి మంగయ్య,మల్లాది లింగయ్య, జ్వలా స్వామి,తదితరులు ఉన్నారు .

## ఈనెల 8న నిర్వహించే లోక్ అదాలత్ కేసులు సద్వినియోగం చేసుకోవాలి

### -కరణ్ కోట్ ఎస్ఐ విఠల్ రెడ్డి

**అక్షర విజేత, తాండూరు**




తాండూర్ మండలం కేసుల రాజీకి లోక్ అదాలత్ మంచి పరిష్కార వేదిక అని కరణ్ కోట్ ఎస్ఐ విఠల్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈనెల 8న తాండూరు మున్సిఫ్ కోర్టులో లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కరణ్ కోట్ పోలీస్టేషన్ లో 75 కేసులు ఉన్నాయని చెప్పారు. లోక్ అదాలత్ నుంచి 25 కేసులు పరిష్కారం కావచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. కేసులను రాజీ కుదుర్చుకోవాలని అనుకునే కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలి

### -ఎంఈఓ బచ్చలి సత్తయ్య



**అక్షర విజేత కొండపాక**

పరీక్షల సమీపిస్తున్న దృష్ట్యా విద్యార్థులను అన్ని అంశాల్లో తీర్చిదిద్ది సిద్ధంగా ఉంచాలని కుకునూరు పల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు. మండలంలోని మెదినీపూర్, కుకునూర్ పల్లి,ముద్దాపూర్ ప్రాథమిక పాఠశాలలను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల స్థాయిని పరీక్షించి పలు సూచనలు చేశారు. సిలబస్ పూర్తిగా అయినందున రివిజన్ చేసి విద్యార్థుల అనుమానాలను నివృత్తి చేయాలన్నారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.



# యు డి ఐ డి పొందే విధానంపై దివ్యాంగులకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్న ఖమ్మం జిల్లా కలెక్టర్






### -దివ్యాంగులు గౌరవప్రదమైన జీవితం గడిపేలా కృషి..... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### -ప్రతి మండల కార్యాలయంలో దివ్యాంగులకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు

**అక్షర విజేత ఖమ్మం :**

జిల్లాలో దివ్యాంగులు గౌరవప్రదమైన జీవనం గడిపేలా కృషి చేస్తున్నామని, వారికి ప్రభుత్వం తరపు నుంచి పూర్తి స్థాయిలో సహాయ, సహకారాలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో యూనిక్ డిజెబిలిటీ ఐడెంటిటీ కార్డు ( యు డి ఐ డి ) పొందే విధానంపై దివ్యాంగులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూదివ్యాంగులందరికి హక్కులు కల్పించే చట్టాలపై అవగాహన కల్పించాలని అన్నారు. దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ను పూర్తి స్థాయిలో తెలుసుకొని చర్చ పెట్టుకోవాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో దివ్యాంగుల కోసం ర్యాంప్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ కార్యక్రమంలో దివ్యాంగులకు రిజర్వేషన్ లబ్ది చేకూర్చడం జరుగుతుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఉపాధి శాఖ సమన్వయంతో దివ్యాంగుల కోసం ప్రత్యేక ఎంప్లాయి మెంట్ ఎక్స్ చెంజ్ ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎంప్లాయిమెంట్ ఎక్స్ చెంజ్ ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉన్న వివిధ ఉపాధి అవకాశాలలో దివ్యాంగులకు అనువైన ఉపాధి లభించే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. జిల్లాలో కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ ప్రాతిపదికన నూతనంగా నియమించబడే డేటాఎంట్రీ ఆపరేటర్ లలో దివ్యాంగులకు అవకాశం కల్పిస్తున్నామని అన్నారు.దివ్యాంగులు సమాజంలో గౌరవ ప్రదమైన జీవనం గడిపే విధంగా చర్యలు తీసుకుంటు న్నామని అన్నారు. దివ్యాంగులను ఎగతాళి చేసిన, చిన్న చూపు చూసిన, దాడులు చేసినా చట్ట ప్రకారం శిక్షకు అర్హులు అవుతారని, వెంటనే సంబంధిత మండల తహసిల్దార్ కు ఫిర్యాదు చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలోని ప్రతి మండల తహసిల్దార్ కార్యాలయంలో దివ్యాంగుల కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. దివ్యాంగుల ఫిర్యాదుల పరిష్కారం కోసం జిల్లా స్థాయిలో దివ్యాంగుల సమన్వయ కమిటీని పునరుద్ధరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మండలాల వారీగా దివ్యాంగులకు ఉన్న వాట్సాప్ గ్రూపు లలో ప్రభుత్వ పథకాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించాలని అన్నారు. ప్రతి నెలా దివ్యాంగులతో సమావేశాలు నిర్వహించి ఫిర్యాదుల పరిష్కార పురోగతి, సంక్షేమ పథకాల అమలు తీరును సమీక్షించుకోవాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఏర్పాటు చేసే స్త్రీ టీ షాపు లలో దివ్యాంగ మహిళలకు 50 శాతం కేటాయించాలని నిర్ణయించామని అన్నారు. అక్టోబర్ 31, 2023 వరకు జారీ చేసిన సదరం సర్టిఫికెట్ల వివరాలను కేంద్ర ప్రభుత్వానికి పంపి యూ.డి.ఐ.డి కార్డులను సిద్ధం చేశామని, వీటిని త్వరలోనే లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని అన్నారు.

1 నవంబర్, 2023 నుంచి ఫిబ్రవరి 28, 2025 వరకు నూతనంగా జారీ చేసిన సదరం సర్టిఫికెట్ల వివరాలను పంపి వారికి కూడా యూ.డి.ఐ.డీ కార్డులు అందేలా చర్యలు చేపట్టామని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి. కార్డుల కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తు చేసుకునే సమయంలో ఫోన్ నెంబర్, అడ్రస్ సరిగా నమోదు చేయాలని, యూ.డి.ఐ.డి. కార్డులు నేరుగా స్పీడ్ పోస్ట్ ద్వారా ఇంటికి చేరుతాయని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి. కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రి లో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూ.డి.ఐ.డి. కార్డు జనరెట్ చేస్తామని అన్నారు. యూ.డి.ఐ.డి. పోర్టల్ లో కొత్త వ్యాధులను కూడా చేర్చడం జరిగిందని అన్నారు. ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న తర్వాత మన ఫోన్ కు మెడికల్ క్యాంపు సమాచారం మెసెజ్ ద్వారా అందుతుందని, ఖమ్మం జిల్లాలోని దివ్యాంగులకు నేరుగా ఫోన్ చేసి ఏ ఏ పత్రాలు తీసుకొని రావాలోసమాచారం అందించేలా వ్యవస్థ ఏర్పాటు చేస్తామని అన్నారు.మెడికల్ క్యాంపులో వైకల్యం నిర్ధారించిన తర్వాత సదరు వివరాలను వైద్యులచే ధృవీకరించి వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేసి యూ.డి.ఐ.డి. కార్డు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఖమ్మం జిల్లాలో జారీ చేసిన సదరం సర్టిఫికెట్ లలో కొన్నింటిలో వైద్యుల సంతకాలు మిస్ కావడం వల్ల దివ్యాంగులు ఇబ్బందులు గురవుతున్నారని తెలుపగా, వాటికి కూడా యూ.డి.ఐ.డి. కార్డు జారీ చేసేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. ఖమ్మం జిల్లాలోని షాపింగ్ మాల్స్, ఫంక్షన్ హాల్స్, ప్రభుత్వ కార్యాలయాల్లో దివ్యాంగుల కోసం తప్పనిసరిగా ర్యాంప్ ఏర్పాటు చేసేందుకు



చర్యలు చేపడతామని అన్నారు. సదరం సర్టిఫికెట్లలో ఉన్న తప్పుల సవరణకు అవకాశం మేరకు చర్యలు తీసుకుంటామని అన్నారు. వైకల్య నిర్ధారణ అంశంలో పరికరాలను ఉపయోగించి సరైన సర్టిఫికెట్లు జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లకు బదులుగా యూనిక్ డిజేబిలిటీ ఐడి కార్డులు జారీ చేయడం జరుగుతుందని, ఇవి ఇతర రాష్ట్రాలలో కూడా ఉపయోగపడతాయని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి. కార్డుల కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని, సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ద్వారా యూ.డి.ఐ.డి. జనరేట్ చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ అవగాహన సదస్సులో డిఆర్వో ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, డిఇఓ సోమశేఖర శర్మ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో మృతి చెందిన ఉపాధి కూలీని ప్రభుత్వ ఆదుకోవాలి

### - వ్య.కా.సం.నేత ధనుంజయనాయుడు విజ్ఞప్తి

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

సూర్యాపేట జిల్లా మోతే మండలం కూడలి గ్రామంలో గుండెపోటుతో మృతి చెందిన ఉపాధి కూలి నిమ్మరబోయిన మహేష్ ను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం(బి కె యం యూ అనుబంధ%శీ%) సంఘం కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ.. ఉపాధి పనికి వెళ్లి ఎండకు తాళలేక ఇంటి వద్దకు వచ్చి మృతి చెందాడని అందువల్ల మహేష్ కుటుంబానికి 10 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని, అతని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగ అవకాశము కల్పించాలని, ఆయన డిమాండ్ చేశారు.. నిన్న మోతే మండలం సందర్శించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్.... పని ప్రదేశంలో మంచినీరు టెంటు ఏర్పాటు చేయాలని సూచన చేశారని జిల్లాలో ఎన్ని చోట్ల పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పిస్తున్నారో ఏపీవోలు సమాధానం చెప్పాలని గతంలో కొన్ని వందలసార్లు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పని ప్రదేశాలలో పరిశీలించి... ఉపాధ పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలైన మంచినీరు టెంట్ మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేసినప్పటికీ అధికారులు చెవిలో




పెట్టకపోవడం వలన మహేష్ దుర్మరణం పాలయ్యాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు . ఉపాధి కూలీలకు ఈ వేసంగిలో ఊరికి రెండు కిలోమీటర్ల దూరంకంటే ఎక్కువ దూరం ఉంటే కూలీలకు ప్రయాణ సౌకర్యం కల్పించాలని ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఉపాధి కూలీలందరికీ 10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు రెమిడాల రాజు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి ఎగ్బాల్ ఉన్నారు

# విద్యతోనే బంగారు భవిష్యత్తు

### -రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు సత్యరాజ్ ఉపారపు

**అక్షర విజేత అదిలాబాద్ టౌన్ :**

అదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో స్వచ్ఛంధంగా 60 మంది ఇంటర్ విద్యారులకు ప్యాడ్లు పరీక్ష సామగ్రి అందజేశారు.విద్యతోనే బంగారు భవిష్యత్తు, సమాజంలో గొప్ప గుర్తింపు లభిస్తుందని రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు సత్యరాజ్ ఉపారపు అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ... విద్యార్థుల జీవితానికి ఇంటర్ మూలస్తంభం లాంటిదని పట్టుదల, క్రమశిక్షణ అలవర్చుకొని శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉత్తీర్ణత సాధించి తమ తల్లిదండ్రులకు,కళాశాలకు , ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు ఒత్తిడి లేకుండా ఆత్మ స్థైర్యంతో పరీక్షలు రాయాలని, మంచి మార్కులతో విజయాలను అందుకోవాలని విద్యతోనే బంగారు భవిష్యత్తు సమాజంలో గొప్ప స్థాయి లభిస్తుందని అన్నారు. కాగా రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ ద్వారా





విద్యార్థులకు, సమాజానికి తన వంతు సేవలు అందిస్తున్న సత్యరాజ్ ని పాఠశాల ప్రిన్సిపాల్, మరియు ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు. కార్యక్రమంలో సామాజిక సేవకులు అతీష్ కుమార్, ఆరిఫ్ సోయం సతీష్ ... ఉపాధ్యాయులు..రమేష్ కుమార్, లచ్చిరాం, సుజాత, మరియు బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# సమీకృత జిల్లా కలెక్టరేట్ లో దివ్యాంగ అర్జీదారులకు ఉచిత మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్





**అక్షర విజేత ఖమ్మం :**

కలెక్టరేట్ కు వివిధ పనుల నిమిత్తం వచ్చే దివ్యాంగులకు కల్పించిన ఉచిత మధ్యాహ్న భోజన సౌకర్యాన్ని ఉపయోగించు కోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి కలెక్టరేట్ లో దివ్యాంగ అర్జీదారులకు కోసం ఏర్పాటు చేసిన ఉచిత మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ 40 రోజుల క్రితం ప్రజావాణి లో వచ్చిన అభ్యర్థన మేరకు జిల్లా అధికారులతో చర్చించి దివ్యాంగ అర్జీదారులకు ఉచిత మధ్యాహ్న భోజనం కల్పించాలని నిర్ణయానికి వచ్చామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ కు వచ్చే దివ్యాంగులకు ఇది వారి కలెక్టరేట్ అనే భావన కల్పించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు.ప్రజలందరికి సేవ చేసేందుకే అధికారులు ఉన్నారని, ముఖ్యంగా సమాజంలో వెనుక బడిన వారికి, దివ్యాంగులకి, బలహీన వర్గాల వారికి సహాయం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజావాణి కార్యక్రమం, వివిధ పనులపై ఎప్పుడు కలెక్టరేట్ కు దివ్యాంగులు వచ్చిన క్యాంటీన్ లో ఏర్పాటు చేసిన ఉచిత మధ్యాహ్న భోజనాన్ని ఉపయోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.రాబోయే 3 నెలల కాలంలో ప్రతి దివ్యాంగుడికి తప్పనిసరిగా యూ.డి.ఐ.డి. కార్డు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ లోని క్యాంటీన్ లో సదరం సర్టిఫికెట్, యూ.డి.ఐ.డి. కార్డుతో టోకెన్ పొందిన వారికి ఉచితంగా మధ్యాహ్న భోజనం కల్పిస్తామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ ఖమ్మం నగరానికి కొంత దూరంలో ఉన్న నేపథ్యంలో దివ్యాంగులకు ఇబ్బందులు కలగవద్దని ఈ ఏర్పాటు చేశామని, నాణ్యమైన భోజనాన్ని క్యాంటీన్ ద్వారా అందిస్తున్నామని, ఒక భోజనంపై 80 రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. దివ్యాంగులను అతిథులుగా భావించి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కలెక్టరేట్ కు వచ్చిన దివ్యాంగులందరికి ఉచిత భోజనం అందుతుందని, ఎవరిని తిరస్కరించడం ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# ఖమ్మం జిల్లా కేంద్రంలో మాదిగల ఆత్మగౌరవ డప్పు ప్రదర్శన ర్యాలీ







## -ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్పి జిల్లా కమిటీ లు
## -ఫెవిలియన్ గ్రౌండ్ నుండి.... జడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగిన మహా ర్యాలీ.

**అక్షర విజేత ఖమ్మం టౌన్**

డప్పు మహా ప్రదర్శన ర్యాలీ అనంతరం అంబేద్కర్ విగ్రహం ముందు సభ జరిగింది. సభా అధ్యక్షత- తూ రు గంటి అంజయ్య మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు వహించగా. ముఖ్యఅతిథిగా: ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు

1. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పై ఏర్పాటుచేసిన ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీం అక్తర్ అందించిన నివేదికలో తప్పులు తడకలతో ఉన్నందున తక్షణమే సవరణలు చేసి మాదిగ ఉపకులాలకు 11% రిజర్వేషన్ ఫలాలను అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. 2. మాదిగల ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణ గ్రూపులుగా కాకుండా ఏ , బి , సి , డి , లుగా వర్గీకరించి జనాభా దామాషా ప్రకారం మాదిగ ఉపకులాలతో, 58 కులాలకు న్యాయం జరగాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

3. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ కులం ఎ మ్మెల్యే లుగా ఉన్న మాదిగలకు తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్లో తక్షణమే మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**పైన తెలపబడిన ప్రధాన మూడు ప్రధాన డిమాండ్లతో ఖమ్మం జిల్లా కేంద్రంలో**

జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల, గ్రామాల, నుంచి డప్పులతో, మాదిగలు ఖమ్మం ఫేవలియన్ గ్రౌండ్కి చేరుకున్నారు. అక్కడనుండి డప్పు వాయిద్యాలతో... రకరకాల విన్యాసాలతో డప్పు మహా ర్యాలీ అంబేద్కర్ విగ్రహ వరకు చేరుకున్నది అక్కడ సభా కార్యక్రమం జరిగింది. జరిగిన సభ కార్యక్రమంలో ఎంఎస్పి మరియు ఎమ్మార్పీఎస్ , అనుబంధ సంఘాల జాతీయ, రాష్ట్ర, జిల్లా, నగర, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు,ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు బచ్చలకూర వెంకటేశ్వర్లు ఎం ఎస్ పిఖమ్మంజిల్లాఅధ్యక్షులుతూరుగంటి అంజయ్య మాదిగఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ,కోలిక పోగు వెంకటేశ్వర్లు, వంగూరి ఆనందరావు, పగిడి కత్తులు ఈదయ్య, గాజుల నరసింహారావు, తూరుగంటి రాము, బాకీ శ్రీను, కూరపాటి ప్రభాకర్, ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు రత్నాకర్, మంద గోపాలరావు, చింతిరాల రాజేష్,నాగభూషణం, బెల్లంకొండ రవి,తోళ్ళ సురేష్, కంచర్ల మోహన్, కలపాల ఏసన్న, సత్తుపల్లి నుండి శ్రీను, అశోక్, సూర్య పెల్లి నాగేశ్వరరావు, సూర్య పెల్లి, వెంకటరత్నం మాదాసు వెంకన్న, గోవిందా సురేష్, చాట్ల భాస్కర్, కొర్ల కంటి రవి, ఇలారపు మురళి, ఆధర్ల అంజన్న, ఆదర్ల ఉపేందర్, రామారావు, కోట కోటి, డేవిడ్, గద్దల రమేష్, కత్తుల శ్రీను, వినోద్, బుట్టి శ్రీను, అంబేద్కర్, నాగరాజు, శేఖర్, వెంకన్న, చిలుముల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

# సైన్స్ పట్ల అవగాహన పెంపొందించుకోవాలి



**అక్షర విజేత కొండపాక**

సైన్స్ పట్ల విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని కొండపాక కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సముద్రాల శ్రీనివాస్, తిమ్మారెడ్డిపల్లి ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు ప్రసన్నమని అన్నారు. బుధవారం పాఠశాలలో విద్యార్థులు తయారుచేసిన 75 సైన్స్ ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. వాటిని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ , డ్రాయింగ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు మహేందర్ రెడ్డి మాధవి లు మాట్లాడుతూ నిత్యజీవితంలో సైన్సు ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ ,రాజశ్రీ, ధన్ గర్ , యాదగిరి పాల్గొన్నారు.




# జర్నలిస్టుల సమస్యను వారంలో పరిష్కరిస్తాం.

## -ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.
## -సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ కు చేరవాణిలో ఆదేశాలు జారి.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ని హైదరాబాద్ తిరుమల హిల్స్ తన నివాసంలో బుధవారం ఇబ్రహీంపట్నం టియుడబ్ల్యూజే 143 అధ్యక్షుడు సూరమని సత్యనారాయణతో కలసి ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ సీతారాంపేట్ జర్నలిస్ట్ కాలనీ సమస్యలపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకోని వచ్చారు. దేవుడు వరమిచ్చిన పూజారి కనికరించినట్లు ఎమ్మెల్యే గత వారం రోజుల క్రితమే జర్నలిస్టు కాలనీ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే లెటర్ పై సంతకం చేసిన ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ మాత్రం కాలయాపన చేస్తున్నారని జర్నలిస్టులు ఎమ్మెల్యేకు విన్నవించగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ కి చరవాణి ద్వారా వెంటనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు చీమల కృష్ణ యాదవ్, హనుమంతు సుదర్శన్, చెరుకూరి మల్లేష్, పాండురంగారెడ్డి, సొప్పరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం



**అక్షర విజేత ఎర్రుపాలెం:**

ఎర్రుపాలెం కు అత్యాధునిక వైద్య సదుపాయాల ఆస్పత్రిని మంజూరు చేయించినందుకు గాను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక, వైద్య, విద్యుత్ ప్రణాళిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క చిత్రపటానికి కాంగ్రెస్ మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి పార్టీ నాయకుల సమక్షంలో ఎర్రుపాలెం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం క్షీరాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మండల ప్రజలు సుదీర్ఘకాల ఆస్పత్రి కలకు శాశ్వత పరిష్కారం సంపూర్ణమైందని సంతోషం వ్యక్తం చేశారు. ఖరీదైన వైద్యసదుపాయాలు ఉచిత వైద్యం,ఆధునిక భవనం, రోగులకు ఆసుపత్రిలో భోజనం సదుపాయాలు కల్పిస్తూ ప్రభుత్వం తాజా నిర్ణయంతో వేల కుటుంబాలకు మేలు జరుగుతుందని దీమా వ్యక్తం చేశారు. వైద్యశాలలో మహిళా ఆరోగ్య వైద్యురాలు,చిన్నపిల్లల అనారోగ్య సమస్యలకు ప్రత్యేక వైద్యులు, ఎముకలకు సంబంధించిన పలు రకాలవైద్యులు అందుబాటులో ఉంటారని, పేద మధ్యతరగతి ప్రజలు విజయవాడ ,ఖమ్మం వెళ్ళవలసిన అవసరం ఉండదని స్థానిక మండల కేంద్రంలోని 24 గంటలు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. ఆస్పత్రి నిర్మాణానికి రూ. 22 కోట్లు మంజూరు చేసిన ఉపముఖ్యమంత్రి భట్టి కి ఎంతో రుణపడి ఉంటామని అందుకు ఆయనకు మండల ప్రజా పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్లస్టర్ ఇంచార్జిలు, వివిధ అనుబంధ సంఘ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు ,మహిళా కాంగ్రెస్ నాయకులు, రైతులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# విద్యార్థులే టీచర్లు అయిన వేళ.

## -దండు మైలారం ప్రభుత్వ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

ఇబ్రహీంపట్నం మండలం దండుమైలారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఎంతో ఉత్సాహంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులందరూ చక్కగా తయారై వచ్చి పాఠాలు చెప్పడం, చాలామంది విద్యార్థులు టీచర్లుగా, పిడి టీచర్లుగా, ప్రధానోపాధ్యాయులుగా దినేష్ కార్తీక్, ఎం ఈ ఓ గా స్పందన, డిప్యూటీ ఈవోగా అఖిల, డీఈవోగా అక్షర, అడిషనల్ కలెక్టర్ గా వైష్ణవి, కలెక్టర్ గా సౌమ్య శ్రీ, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ గా ముస్కాన్ బేగం, విద్యాశాఖ కార్యదర్శిగా అఫీయలు తమతమ పాత్రలలో బాధ్యతలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్, పాఠశాల టీచర్లు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**



రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపీఎస్ బుధవారం రోజు ఆసిఫాబాద్ పట్టణం లోని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల నందు పరీక్షలు జరుగుతున్న సరళిని పరిశీలించారు జిల్లాలోని 19 పరీక్ష కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలులో ఉంటుందని పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు

ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్ ఆసిఫాబాద్ సీఐ రవీందర్ పోలీస్ సిబ్బంది ఉన్నారు

# లయన్స్ క్లబ్ సహస్ర దేవరకొండ ఆధ్వర్యంలో....

**అక్షరవిజేత, దేవరకొండ ప్రతినిధి**




బుధవారం ఉదయం స్థానిక ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల కళాశాలలో 45 మంది విద్యార్థులకు కంటి అద్దాలు సముద్రాల ధనంజయ వారి సతీమణి లక్ష్మీ, చేతులమీదగా పంపిణీ చేయడం జరిగింది. విద్యార్థులకు కంటిచూపు బాగుంటేనే యువత చదువులో అని రంగాలలో బాగా రాణించగలరని వారి శారీరకత ఆరోగ్యం మానసికధా ఆరోగ్యం బాగుండాలి పరీక్షలలో చక్కగా రాయాలి ఉత్తీర్ణులు కావాలి అని వారు మంచి మాటలు విద్యార్థులకు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహస్ర అధ్యక్షురాలు శివపార్వతి, చార్టెడ్ ప్రెసిడెంట్ పున్న శైలజ, లయన్ సముద్రాల ధనంజయ, లయన్ లక్ష్మి, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ సముద్రాల వనజ, డిసి చెరుపల్లి జయలక్ష్మి అదేవిధంగా కళాశాల ప్రిన్సిపాల్ మేడం వారి అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ కమిషనర్ , కమిషనర్ కలిసి కావాలని సస్పెండ్ చేశారని అటెండర్ డి.మాధవి ఆత్మహత్యయత్నం

**అక్షర విజేత ఖమ్మం :**



ఖమ్మం మున్సిపల్ కార్యాలయం లో పనిచేస్తున్న డి.మాధవి ( పి. హెచ్. వర్కర్ ) అటెండర్ గా నగర పాలక సంస్థ నందు 20 సం?లు గా పలు విభాగలయందు అటెండర్ గా పని చేస్తున్నది ఆమెను శానిటరీ సూపర్ వైజర్ కి రిపోర్టు చేయమని ఆదేశించినరు కానీ ఆమె కొన్ని అనారోగ్య సమస్యల వల్ల మేయర్ , కమిషనర్ దగ్గరికి వెళ్లి నన్ను అటెండర్ గానే ఉంచమని అడిగినది కమిషనర్ , మేయర్ ఓకే చెప్పగా శానిటరీ డిపార్ట్మెంట్లో రిపోర్ట్ చేయనందున సోకస్ నోటీసు ఇచ్చారని , సోకస్ నోటీసు కి రిప్లయ ఇచ్చానా ఇవ్వ లేదు కావాలి అని అసిస్టెంట్ కమిషనర్ , కమిషనర్ కలిసి సస్పెండ్ చేశారని బుధవారం సుమారు పదిన్నర గంటల సమయంలో కార్యాలయంలో మత్తు మాత్రలు 30 వరకు మింగి ఆత్మహత్యకు పాల్పడ్డారు . కార్యాలయంలో సహాయ కమిషనర్ మరియు కమిషనర్ వేధింపులు భరించలేక ఈ ఆత్మహత్యలకు పాల్గొనడం జరిగిందని పేర్కొన్నది . మున్సిపల్ ఆఫీస్ లో ఉన్నవారు 108 కి ఫోన్ చెయ్యగా వెంటనే గవర్నమెంట్ హాస్పిటల్ కు పంపారు . ప్రస్తుతం ఐసీయూ లో చికిత్స పొందుతుంది .



# పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 12 గ్రామాల ముఖ్య నాయకుల సమావేశం

**-పురపాలకంతో పాలన మరింత సౌలభ్యం..**

**-మంత్రి పొంగులేటి శీనన్న ఆశీస్సులతో నూతన మున్సిపాలిటీ అన్ని రకాలుగా అభివృద్ధి**

**-ముఖ్యనాయకుల సమావేశంలో వక్తలు దయాకర్ రెడ్డి, రామ్మూర్తి నాయక్, హరినాథబాబు, వెంకట్ రెడ్డి**



**అక్షర విజేత ఖమ్మం :**

పంచాయతీలతో పోలిస్తే పురపాలకంతో పాలన మరింత సౌలభ్యంగా మారుతుందని, మంత్రి పొంగులేటి శీనన్న ఆశీస్సులతో ఏదులాపురం నూతన మున్సిపాలిటీని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, టీపీసీసీ మెంబర్ ధరావత్ రామ్మూర్తి నాయక్, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఏర్పడ్డ ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 12 గ్రామాల ముఖ్యనాయకుల సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో తొలుత ఆయా గ్రామాల నాయకులు వారి వారి అభిప్రాయాలను వ్యక్తపరిచారు. అనంతరం ముఖ్యఅతిథులుగా హాజరై దయాకర్ రెడ్డి, కల్లెం వెంకట్ రెడ్డి, బైరు హరినాథబాబు, ధరావత్ రామ్మూర్తి నాయక్ మాట్లాడుతూ.... ఖమ్మం రూరల్ మండలంలో విలీనమై ఉన్నప్పుడే పై 12 గ్రామాలను గడిచిన ఏడాది కాలంలో కాంగ్రెస్ హయంలో శీనన్న నేతృత్వంలో అభివృద్ధి పరుచుకున్నామని తెలిపారు. ప్రస్తుతం అవి మున్సిపాలిటీలోకి రావడం ద్వారా పాలన మరింత సౌలభ్యమై అన్ని రకాలుగా అభివృద్ధి చెందే అవకాశం ఉ ందని పేర్కొన్నారు. త్వరలోనే మున్సిపాలిటీకి ఎన్నికలు వస్తాయని అప్పటిలోగా పార్టీని ఇంకా మరింత పటిష్ట పరుచుకోవాలని ఆయా ప్రాంతాల నాయకులకు సూచించారు. తాజా సమాచారం ప్రకారం 32వార్డులుగా ఏదులాపురం మున్సిపాలిటీ ఏర్పడిందన్నారు. అంటే ఒక్కో ప్రాంతం నాలుగైదు డివిజన్ లుగా విభజించబడిందని తెలిపారు. దీని ద్వారా ఆయా ప్రాంతాల్లో పాలన మరింత మెరుగుపడి ప్రజలకు అన్ని రకాల సదుపాయాలు అందుబాటులో వచ్చే అవకాశం ఉందన్నారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాలకు ధీటుగా పాలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. పంచాయతీలుగా ఉన్నప్పుడే ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో సీసీ రోడ్లు నిర్మాణం పూర్తయిందని తెలిపారు. మున్సిపల్ పాలన మొదలయ్యాక డ్రైనేజీ వ్యవస్థను కూడా మెరుగుపరచుకుందామని తెలిపారు. బీటీ రోడ్లకు ప్రతిపాదనలు పంపి నిధులు కూడా మంజూరు చేయించుకోవడం జరిగిందన్నారు. ఇంకా అనేక రకాలుగా నాయకుల సమిష్టి కృషితో ఏదులాపురం మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకుందామని వారు పేర్కొన్నారు.

# ముదిగొండ మండలంలో వివిధ కుటుంబాలను పరామర్శించిన తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య

**అక్షర విజేత ముదిగొండ:**

ఎడవల్లి గ్రామంలో సీనియర్ పార్టీ నాయకులు శెట్టి వీరయ్య ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి, వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అదే గ్రామంలో పార్టీ సానుభూతిపరుడు మొండితోక శ్రీను మృతి చెందడంతో ఈరోజు ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో మరణించిన సామేనేని నాగమణి కుటుంబాన్ని వారు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, ముదిగొండ మండల పార్టీ అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, నాయకులు బంక మల్లయ్య, మీగడ శ్రీనివాస్ యాదవ్, ముత్యాల వెంకటప్పారవు, చెరుకుపల్లి బిక్షం, మల్లేపల్లి శంకర్, వీరనారాయణ, నాయిని వెంకటేశ్వర్లు, పోటు ప్రసాదు, సంజీవరెడ్డి, జగన్నాథం తదితరులు ఉన్నారు.









# సిపిఎం ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా

**-రైతాంగ సమస్యలు పరిష్కరించకుంటే మీల్టెంట్ పోరాటాలకు సిద్ధం**

**-ఖమ్మంలో మిర్చి బోర్డ్ ఏర్పాటు చేయాలి తెలంగాణ రైతు సంఘం హెచ్చరిక**




**అక్షర విజేత ఎర్రుపాలెం:**

రైతులకు సాగు పైర్లకు నీటి సామర్థ్యాన్ని పెంచే దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండల కేంద్రం ఎమ్మార్వో కార్యాలయం ముందు రైతు సంఘం జిల్లా నాయకులు గొల్లపూడి పెద్ద కోటేశ్వరావు ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించారు. అనంతరం సిపిఎం పార్టీ రైతు సంఘం జిల్లా నాయకులు దివ్వెల వీరయ్య మద్దాల ప్రభాకర్ మాట్లాడుతూ రైతాంగ సమస్యలు పరిష్కరించుకుంటే మిల్టెంట్ పోరాటాలు చేయటానికి వెనకడుగు వేసేది లేదని ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశారు. అధికారుల పర్యవేక్షణ లోపించిందని సాగు తాగునీరు సమస్యలు పరిష్కరించకుండ అలసత్వం వహిస్తున్నారని ఎండిపోతున్న వరి మొక్కజొన్న పంటలను ఆదుకోవాలని సకాలంలో నీరు అందించి రైతులకు దిగుబడి వచ్చే విధంగా ప్రణాళికలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మిర్చి ధర మద్దతు కోసం ఆహార పంటగా గుర్తించాలని,ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలని, షరతులు లేకుండా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలన్నారు, సాంకేతిక లోపం వలన ఆగిపోయిన అయ్యవారిగూడెం సొసైటీ రైతుల రుణమాఫీ లోప భూయిష్టంగా ఉన్నదానిని నివృత్తి చేయాలని, రైతు భరోసా, భూ సమగ్ర సర్వే,సన్న వడ్లకు బోనాస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. కట్లేరు స్థిరీకరణ సామర్థ్యం పెంచే విషయమై ఎన్ఎస్పీ కెనాల్ మూడో జోన్ నుండి రెండో జోనుగా మార్చే వరకు సాగర్ జలాలతో చెరువులు నింపాలని,అర్హులైన రైతులందరికీ పెండింగ్ పట్టాదారు పాసు పుస్తకాలు అందించాలని స్థానిక తహసిల్దార్ మన్నే ఉషా శారదకు వినతులతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. తాసిల్దార్ ఆదేశాల మేరకు ఇరిగేషన్ అగ్రికల్చరల్ అధికారులు ధర్నా వద్దకు వచ్చి మాట్లాడుతూ ఇరిగేషన్ శాఖ సాంబశివ మాట్లాడుతూ కట్లేరుకుసాగర్ జలాలు వచ్చే పరిస్థితి కనబడటం లేదని ఇక్కడ రైతులు పడుతున్న పరిస్థితులను పంటలు ఎండిపోతున్న దుస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని సిపిఎం నాయకులు హామీ ఇచ్చారు. అనంతరం అగ్రికల్చరల్ ఏవో బోయినపల్లి శివ మాట్లాడుతూ రైతుల రుణమాఫీ లిస్టు సిద్ధంగా ఉందని ప్రభుత్వానికి త్వరలో అందజేస్తామని సన్న వడ్లకు బోనస్ పడాల్సి ఉందని అది కూడా త్వరలో వస్తాయని తెలిపారు. ఎలాంటి షరతులు లేకుండా రైతు భరోసా అందిస్తామన్నారు. అయ్యవారిగూడెం సహకార సంఘం 191 మంది రైతులు సమస్య సాంకేతిక లోపం సరిచేసేమని అయితే సహకార సంఘం సభ్యులు హైదరాబాద్ వెళ్లి కలిస్తే సమస్య పరిష్కారం అవుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నల్లబోతు హనుమంతరావు,సిఐటియు నాయకులు సగ్గుర్తి సంజీవరావు, వ్యవసాయ శాఖ కార్మిక సంఘం నాయకులు నాగులవంచ వెంకట్రామయ్య, గామాస్ జోగయ్య, డివైఎఫ్ఐ నాయకులు వీరాంజనేయులు, షేక్ నాగుల మేర,వెంకటేశులు, బసవయ్య, కూడెల్లి నాగేశ్వరరావు, సామినేని సుబ్బారావు, బాలకృష్ణారెడ్డి, రైతులు సిపిఎం పార్టీ నాయకులు పాల్గొన్నారు

# గిరిజన మహిళా డిగ్రీ కళాశాలను సందర్శించిన ప్రిన్సిపల్ సెక్రటరీ...

**అక్షరవిజేత, దేవరకొండ ప్రతినిధి**

దేవరకొండలోని గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలను గిరిజన సంక్షేమ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ ఎ.శరత్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. కళాశాలలోని అన్ని విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ శరత్, ఏ ఎస్ పి మౌనిక విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థినులను కెరీర్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నల్గొండ ఆర్సీవో ఈ.బలరాం, ప్రిన్సిపాల్ డాక్టర్



# విద్యాభివృద్ధి కోసం సువెన్ ఫార్మా సేవలు అభినందనీయం



## -సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

విద్యాభివృద్ధి కోసం సువెన్ ఫార్మాస్యుటికల్స్ చేసే సామాజిక సేవ కార్యక్రమాలు అభినందనీయం, అమోఘం అని సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో సువెన్ ఫార్మా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి ఎస్ ఆర్ ) లో భాగంగా అక్షర ఫౌండేషన్ ద్వారా సువెన్ ఫార్మా పరిసర ప్రాంత విద్యార్థులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సువెన్ ఫార్మా కంపెనీ ఎన్నో మెడికల్ క్యాంపులు, మంచినీటి సౌకర్యాలను కల్పించిందని వివరించారు. విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులపై ఆర్థిక భారం పడవద్దు అనే ఉద్దేశంతో, పేద విద్యార్థులు ఎక్కువగా చదువుకోవాలని సదాశయంతో సామాజిక సేవ కార్యక్రమాల్లో భాగంగా చెక్కుల పంపిణీ చేపట్టడం హర్షనీయమన్నారు. అన్నారు. సూర్యాపేట లో షీ టీం, భరోసా సెంటర్ ను సువెన్ ఫార్మా ఏర్పాటు ఎస్పీ గుర్తు చేశారు. సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న సువెన్ ఫార్మా మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు కూడా చేపట్టడానికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. సువెన్ ఫార్మా అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ బాబు మాట్లాడుతూ సూర్యాపేట పురపాలక సంఘ పరిధిలోని ఉన్నత పాఠశాలలో జాన్యా ఫౌండేషన్ ల్యాబ్ ఇన్ బాక్స్ ద్వారా మ్యాథమెటిక్స్, కెమిస్ట్రీ, ఫిజిక్స్ తదితర విభాగాలలో ప్రయోగాల ద్వారా శాస్త్రీయ విద్యా విధానాన్ని సువెన్ ఫార్మా ఆధ్వర్యంలో అందిస్తున్నామని వివరించారు. అగస్య ఫౌండేషన్ ద్వారా మొబైల్ సైన్స్ ల్యాబ్ తో పాఠాలను ప్రయోగాత్మకంగా ఉన్నత పాఠశాలలో





సైన్స్ పట్ల విద్యార్థుల ఆసక్తిని పెంపొందించే విధంగా ప్రయోగాల ద్వారా వివరిస్తూ భవిష్యత్తులో సైన్స్ పై విద్యార్థులు పట్టు సాధించేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. మూఢనమ్మకాల పట్ల విద్యార్థులలో చైతన్యం కలిగిస్తున్నామని, శాస్త్రీయ భావనలు పెంపొందించడానికి పలు రకాల కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. సువెన్ ఫార్మా పరిసర ప్రాంతాలలో పేద గిరిజన విద్యార్థులలో డ్రాపౌట్స్ ను తగ్గించి ఉన్నత విద్యను అందించాలని ఉద్దేశంతో పాఠశాల విద్యార్థులకు నగదు పారితోషికంతో పాటు బూట్లు, టైలు, బెల్టులు, బ్యాగులు, నోటు పుస్తకాలు చెప్పారు అందజేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అదనపు ఎస్పి మేక నాగేశ్వరరావు, అక్షర ఫౌండేషన్ వ్యవస్థాపకులు యాస రామ కుమార్ రెడ్డి, సువెన్ సీనియర్ మేనేజర్ వెంకటరమణ, డిప్యూటీ మేనేజర్ సైదులు, ఫెసిలిటీ మేనేజర్ జీవన్ నాయక్, మహేష్, వివిధ ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శి కి మాతృవియోగం



**అక్షర విజేత తిరుమలాయపాలెం**

మండలంలోని మహమ్మదాపురం గ్రామానికి చెందిన జినక శ్రీనివాస్ మాతృమూర్తి జినక లక్ష్మమ్మ (85) వయోభారంతో మంగళవారం రాత్రి స్వగృహంలో కన్నుమూశారు.ఆమె భౌతికకాయాన్ని జర్నలిస్టుల బృందం బుధవారం సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.కుమారుడు శ్రీనివాస్ ను పరామర్శించి ఓదార్చారు.అధైర్య పడొద్దని,మనోధైర్యాన్ని కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వామపక్ష భావజాలం కలిగిన లక్ష్మమ్మ ఆదర్శ జీవితం గడిపారని,మరణం కుటుంబానికి తీరని లోటని తెలిపారు.కాగా శ్రీనివాస్ తల్లాడ మండలంలో పంచాయితి కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు కూరపాటి విజయ్ కుమార్ ,గోవింద వెంకట్,గుజ్జా రామకృష్ణ,డిపిఎం ఆంజనేయులు,సుబ్లేడు పంచాయితి కార్యదర్శి రాజ్ కుమార్,మాజీ సర్పంచ్ బోడపట్ల నర్సయ్య, జినక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

## -పరీక్ష సెంటర్ను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్



**అక్షర విజేత కొండపాక**

కొండపాక మండలంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమైయ్యాయి. కొండపాక మోడల్ స్కూల్, కొండపాక జూనియర్ కళాశాలలో రెండు సెంటర్లను ఏర్పాటు చేశారు. కొండపాక జూనియర్ కళాశాలలో 170 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 165 మంది మాత్రమే పరీక్షలు రాశారు. ఐదుగురు విద్యార్థులు గైరాజరయ్యారు. అలాగే కొండపాక మోడల్ స్కూల్ లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 176 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా అవకాంత172 మంది మాత్రమే రాశారు ఇక్కడ కూడా ఐదుగురు గైరాజరయ్యారు. కొండపాక మోడల్ స్కూల్ లో జరుగుతున్న పరీక్షలను జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్ పరిశీలించారు.

# ఇళ్ల స్థలాల కోసం టీడబ్ల్యూజేఎఫ్ ఒంటరి పోరాటం





## -జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలకోసం కృషి
## -10న ఖమ్మంలో సభ్యత్వ నమోదు ప్రారంభం
## -పదవులకు రాజీనామా చేశాకే కొత్త వారి చేరిక
## -సొసైటీ త్రీమన్ కమిటీ నుంచి వైదొలగాలని నిర్ణయం, ఫెడరేషన్ జిల్లా కమిటీ సమావేశంలో తీర్మానం

**అక్షర విజేత ఖమ్మం :**

జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలు కోసం ఒంటరిగా పోరాడాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ( టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ నిర్ణయించింది. మంచికంటి ఫంక్షన్ హాలులో సంఘం జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ నెల పదో తేదీ నుండి సభ్యత్వ నమోదు ప్రారంభం అవుతుంది. యూట్యూబర్లు మినహా ఆర్ ఎన్ ఐ గుర్తింపు ఉన్న అన్ని పత్రికలవారికి, అక్రిడిటేషన్ కార్డు లేకున్నా సీనియారిటీ ఉన్న ఇండిపెండెంట్ జర్నలిస్టులకు సంఘం సభ్యత్వం ఇవ్వాలని రాష్ట్ర కమిటీ నిర్ణయం తీసుకుందని రాష్ట్ర బాధ్యులు, జిల్లా ఇంఛార్జి రాజశేఖర్ తెలిపారు. ఇతర యూనియన్ల నుండి చేరేవారు ముందుగా తమ పదవులకు రాజీనామా చేసి రావాలన్నారు. ఎవరికీ ముందుగా పదవులు హామీ ఉండదన్నారు. సభ్యత్వ నమోదు ప్రారంభం రోజు రాష్ట్ర నాయకత్వం హాజరు అవుతుందని, సభ్యత్వ నమోదు కార్యక్రమం అన్ని మండలాల్లో కూడా విజయవంతం చేసేందుకు జిల్లా కమిటీ సభ్యులు అందరూ శక్తి మేరకు పని చేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సొసైటీల ద్వారా ఇళ్ళ స్థలాలు వచ్చే అవకాశం లేని దృష్ట్యా.. ఖమ్మం నగరంలో జర్నలిస్టులకు న్యాయం జరిగేలా ఫెడరేషన్ తరపున ఒంటరిగానే కృషి చేయాలని నిర్ణయించారు. ఇకపై స్థంభాద్రి సొసైటీ తరపున కానీ, ఇతర యూనియన్లతో కలిసి పోకూడదని నిర్ణయించారు. సొసైటీలో సంఘం తరపున ఉన్న పదవులను వదులుకోవాలని తీర్మానం చేశారు. ఉమ్మడి ఉద్యమాలకు రాష్ట్ర కమిటీ పిలుపు ఇచ్చిన సందర్భాలలో మాత్రమే అన్ని యూనియన్ల తో కలిసి పనిచేయాలని నిర్ణయం చేశారు. సమావేశంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పల్లా కొండలరావు, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, నాయకులు తేనె వెంకటేశ్వర్లు, చీనేని బాలకృష్ణ, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, జక్కంపూడి కృష్ణ, మోహన్ రావు, నాగుల్ మీరా, బంకా వెంకటేశ్, వీసారపు అంజయ్య, బోయినపల్లి అంజయ్య, విష్ణు, కందికొండ శ్రీనివాసరావు, నారాయణ, శివారెడ్డి, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా కంటి వైద్య శిబిరాల ఏర్పాటు...



**అక్షరవిజేత, దేవరకొండ ప్రతినిధి**

గుండ్లపల్లి డిండి లయన్స్ క్లబ్ ఉన్నంతవరకు కంటి సమస్యలతో ఏ ఒక్కరూ ఇబ్బందులు ఎదుర్కోకూడదనే ఉద్దేశంతో నియోజకవర్గ వ్యాప్తంగా ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ అన్నారు. డిండి మండలంలోని దాసరి నెమలిపురి గ్రామంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని జాతర పురస్కరించుకొని ఏర్పాటు చేశారు. 200 మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

# జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ చే టీఎన్జీవోస్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ





**అక్షర విజేత ఖమ్మం :**

మార్చి 8న జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు టిఎన్జీవోస్ యూనియన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ చే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మహిళా విభాగాన్ని అభినందించారు. ఏ ఏ క్రీడలు నిర్వహిస్తున్నది వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహిళా ఉద్యోగినిలకు ఏమన్న సమస్యలు ఉన్నాయా అని వివరాలు అడిగారు. ఎటువంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ మహిళా విభాగం చైర్ పర్సన్ జి.మృదుల, కన్వీనర్ బి.వి. సుబ్బమ్మ టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కొనిదెన శ్రీనివాస్ ట్రెజరర్ వలపు వెంకన్న జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర రమేష్ జాయింట్ సెక్రెటరీ శీలం రాధికా రెడ్డి కార్యవర్గ సభ్యురాలు నెల్లూరి విజయ, పబ్లిసిటీ సెక్రటరీ ఎర్రమళ్ళ శ్రీనివాసరావు మహిళా విభాగం కార్యవర్గం వెంకటమ్మ, భావన వెన్నెల, కోమలి,శ్రావణి, హసీనా, వసంత, రమ్య, రాంబాయి, షేక్ జరీనా, లక్ష్మి,మాధురి, నాగలక్ష్మి, ఫాతిమా ఫార్వీన్ ,మాణిక్యం, రమాదేవి, పార్వతి, హిమబిందు మొదలగువారు పాల్గొన్నారు. తదుపరి మహిళా విభాగం కార్యవర్గం ఐ డి ఓ సి లోని అన్ని డిపార్ట్మెంట్లోని మహిళా ఉద్యోగులను కలిసి పోస్టర్, పాంప్లెట్లు అందజేసి మార్చి 8న ఉదయం 10.00 గంటల నుండి టిఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు అందరూ హాజరు కావలసిందిగా ఆహ్వానించారు.

# ఆసిఫాబాద్: పరీక్ష కేంద్రంలో కలెక్టర్ తనిఖీ



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**

కొమురంభీం జిల్లా ఆసిఫాబాద్ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దౌత్రే బుధవారం తనిఖీ చేశారు కేంద్రంలోని మౌలిక సదుపాయాల కల్పన ప్రహరీ భద్రతా అంశాలను పరిశీలించారు వైద్య శిబిరాన్ని పరిశీలించడంతో పాటు ఎండల దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు సిట్టింగ్ ఫ్లయింగ్ స్కాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు

## చివరి ఆయకట్టుకు నీరు అందించేందుకు చర్యలు చేపట్టాలి

**-సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్**



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

ఎస్సార్ ఎస్పీ స్టేజ్ టు ద్వారా సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ నియోజకవర్గ లోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడానికి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరం నుండి ఇరిగేషన్ అధికారులు ,రెవెన్యూ, పోలీస్ వ్యవసాయ శాఖ అధికారులతో వేబేక్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎస్సారెస్పీ ద్వారా సాగునీరు అందించడం జరుగుతుందని రైతులు నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇరిగేషన్ అధికారులు, రేవెన్యూ, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలని పగలు, రాత్రి సమయాలలో కూడా కాలువల వెంట తిరుగుతూ పరిశీలించాలని, కొందరు రైతులు కాలువల వెంట మోటార్లతో నీటిని వృధా చేస్తున్నారని అటువంటి పరిశీలించి అరికట్టాలని తెలిపారు. అలాగే విద్యుత్ శాఖ అధికారులు ఇల్లీగల్ గా లైన్లకు కరెంటు వైర్లు తగిలించి మోటార్లతో నీటిని తోడివేస్తారని విద్యుత్ శాఖ అధికారులు కూడా కరెంటు లైన్ల వెంట పరిశీలిస్తూ తగిలిచ్చిన వైర్లను తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇరిగేషన్ అధికారులు ప్రతిరోజు నీటి వినియోగాన్ని పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. ఇరిగేషన్ అధికారులు రానున్న పది రోజులు జాగ్రత్తగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎస్పీ శివధర్మతేజ, డిసి ప్రేమ్చంద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె సత్యనారాయణ , వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రేడ్డి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## రికార్డులు ట్యాంపరింగ్ చేసినందుకు ఇద్దరు గిర్ధావర్ లు సస్పెండ్.

**-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్‌లి**



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

మోతే తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను ట్యాంపరింగ్ చేసినందుకు గాను ఇద్దరు గిర్ధ వార్ లను సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. మోతే మండల గిర్దవార్ గా విధులు నిర్వహిస్తున్న జే నిర్మలదేవి, అదనపు గిర్ధవార్ షేక్ మన్సుర్ అలీలు పాత పహాణి రికార్డులలో పేర్లు లేకపోయినా పేర్లు ఉన్నట్లు సృష్టించి ధరణి లో మిస్సింగ్ సర్వే నెంబర్లు కింద 11 దరఖాస్తులు చేపించి భూమి ఉన్నట్టు తప్పుడు ధ్రువీకరణ చేసి పంపించటం జరిగిందని అన్నారు. నిన్న రాత్రి ఇట్టి విషయమై కలేక్టర్ మోతే తహసీల్దార్ కార్యాలయానికి వేళ్ళి రికార్డులు పరిశీలించి ట్యాంపరింగ్ చేయటం జరిగిందని నిర్ధారించడమైనది. పలు రికార్డులను ట్యాంపరింగ్ చేసి ఉన్నత అధికారులను తప్పుదోవ పట్టించిన మోతే మండల గిర్ధవార్లు జే నిర్మలదేవి, అదనపు గిర్ధవార్ షేక్ మన్సుర్ అలీ లను సస్పెండ్ చేస్తున్నట్లు అలాగే తదుపరి విచారణలో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకోవటం జరుగుతుందని ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్ తెలిపారు.

## నియోజకవర్గ సమీక్ష సమావేశం లో పాల్గొన్న గౌరవ నియులు శ్రీ భోస్లే నారాయణ్ రావు పటేల్ గారు



అక్షర విజేత : నిర్మల్ జిల్లా : బాసర

ఈ రోజు గాంధీ భవన్ లో అదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సమీక్ష సమావేశం. టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మీనాక్షి నటరాజన్ మంత్రి సీతక్క ఏఐసీసీ కార్యదర్శులు విష్ణునాథ్ .విశ్వనాథం.ఎంఎల్ఏ బొజ్జు.మరియు ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే గౌరవ నియులు శ్రీ భోస్లే నారాయణ్ రావు పటేల్ పాల్గొన్నారు.

కార్యక్రమం అనంతరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మరియు శంకర్ చేంద్రే మాజీ ఎంపీపీ చంద్రకాంత్ మరియు నిర్మల్ జిల్లా నాయకులు జంగం శశిధర్ మరియు తదితరులు పాల్గొన్నారు

# తపాస్ పల్లి నీటిని మూడు రోజుల్లో నీళ్లు వదలకుంటే రాజీవ్ రహదారిని దిగ్బంధం చేస్తాం





**-సిద్దిపేట ప్రాంతాన్ని ఎడారిగా మార్చాలని ప్రభుత్వం చూస్తుంది**

**-ఇటు వచ్చే నీటిని పక్క జిల్లాలకు మళ్లిస్తున్న మంత్రులు వంటేరు ప్రతాపరెడ్డి**

అక్షర విజేత కొండపాక

రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధ పాలనతో పంట పొలాలన్నీ ఎండిపోతున్నాయని కొండపాక మండలానికి తపాస్ పల్లి రిజర్వాయర్ డి 4 కాల్వ ద్వారా సాగునీరు అందించకుంటే రాజీవ్ రహదారిని దిగ్బంధం చేస్తామని బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి హెచ్చరించారు. బుధవారం కొండపాక మండలంలోని దమ్మకపల్లిలో ఎండిపోయిన పంటలను, బోసిపోయిన నీటి కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తపాస్ పల్లి రిజర్వాయర్ నుంచి కొండపాక మండలంలోని పలు చెరువులకు కాలువల ద్వారా నీటిని నింపాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ నీటిని ఇక్కడి ప్రాంత వాసులకు అందివ్వకుండా మంత్రులు తమ తమ జిల్లాలకు మళ్లిస్తున్నారన్నారు. ఇక్కడి రైతాంగన్ని మోసం చేస్తూ దొంగచాటుగా నీటిని వారి జిల్లాలకు తీసుకెళ్తున్నారన్నారు. కెసిఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పాలనలో రెండు పంటలకు సాగునీరు అందించి పంటలు ఎండిపోకుండా చూసామని పేర్కొన్నాడు. కొండపాక మండలంలో కాలువలకు ఇరువైపులా 6 ఎకరాలకు నీరంది పంటలు పండేవన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి తపాస్ పల్లి రిజర్వాయర్ నుంచి కొండపాక మండలానికి ఒక్క చుక్క నీరు రాలేదన్నారు. వెంటనే నీటిని విడుదల చేయాలని లేనిచో రైతులతో ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. రైతులను పట్టించుకోని ప్రభుత్వానికి వారి ఉసురు తగులుతుందన్నారు. ఆయన వెంట రాగల దుర్గయ్య, నూనె కుమార్, అనంతల ప్రశాంత్, రాధా కిషన్ రెడ్డి, రాజిరెడ్డి , సంజీవరెడ్డి, రవీందర్ , సురేందర్ రెడ్డి ,అహమ్మద్ గోనె శ్రీనివాస్, కోడెల మల్లేశం తదితరులు ఉన్నారు

# జర్నలిస్టులకు ప్రమాద బీమా అందించడం అభినందనీయం భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**-జర్నలిస్టుల అటాక్స్ కమిటీ పునరుద్ధరించాలని కోరుతూ వినతిపత్రం అందజేసిన టీ.ఎస్.జె యు నేతలు**

అక్షర విజేత ములుగు ప్రతినిధి:



జర్నలిస్టులకు వ్యక్తిగత ప్రమాద బీమా అవసరం అని, టీ.ఎస్.జె.యూ జర్నలిస్టులకు ప్రమాద బీమా అందించడం అభినందనీయమని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీ.ఎస్.జె.యు) ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం లో కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా జర్నలిస్టులకు వ్యక్తిగత ప్రమాద బీమా పత్రాలను అందజేశారు.రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని ఆదేశాల మేరకు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్,ఎన్ యుజె(ఐ)జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్ ఆధ్వర్యంలో టీఎస్ జెయు జిల్లా కమిటీ సభ్యులు కలసి జర్నలిస్టుల దాడులకు సంబంధించిన కమిటీని పునరుద్ధరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, జర్నలిస్టులకు టీ.ఎస్.జె.యు ఆధ్వర్యంలో రూ.5 లక్షల వ్యక్తిగత ప్రమాద బీమా ఇవ్వడం సంతోషకరమని అన్నారు.విధి నిర్వహణలో రాత్రింబవళ్లు అనే తేడా లేకుండా వార్తా సేకరణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. అలాంటి సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. టీఎస్ జె యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ, జర్నలిస్టులకు ప్రభుత్వ కల్పించే సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని కోరారు. హెల్త్ కార్డులు అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో పని చేసే విధంగా చొరవ తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్,జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్,జిల్లా ఉపాధ్యక్షులు, గట్టు రవీందర్,సంయుక్త కార్యదర్శులు పల్నాటి రాజు,కడపాక రవి,కోశాధికారి గా సంగెమ్ శేఖర్,ఆర్గనైజ్ సెక్రెటరీ మారేపల్లి చంద్రమౌళి, బొల్లపెల్లి జగన్,ఈసి సభ్యుడు కె.దేవేందర్ మీడియా ఇంచార్జి కార్నూరి సతీష్.. తదితరులు పాల్గొన్నారు.

# కేసుజిలు, పిర్యాదులు పెండింగ్ ఉంచకుండా పని చేయాలి.









**.- మహిళా సంభంద పిర్యాదులు, కేసులపై వేగంగా పని చేయాలి.**

**- కోర్టు లతో సమన్వయంతో పని చేయాలి.**

**- మెడికల్ సర్టిఫికెట్స్, పోస్టుమార్టం సర్టిఫికెట్, ఎఫ్ ఎస్ ఎల్ రిపోర్ట్స్ తీసుకోవడంలో జాగ్రత్తలు పాటించాలి.**

**-పోలీసు సిబ్బందికి సూచనలు చేసిన జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్**

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

బుధవారం జిల్లా పోలీసు కార్యాలయం నందు జిల్లా పోలీసు అధికారులతో జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్, అదనపు ఎస్పీ నాగేశ్వరరావు తో కలిసి జిల్లా పోలీసు అధికారుల నెలవారి సమీక్షా సమావేశం నిర్వహించినారు. ఈ సమావేశం లో భాగంగా జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల డాక్టర్స్ పోరెన్సిక్ సైన్స్, వైద్యుల రిపోర్ట్స్ పొందడం అనే అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మెడికల్ సర్టిఫికెట్, పోస్టుమార్టం నివేదిక, ఎఫ్ ఎస్ ఎల్ రిపోర్ట్స్ పొందడం ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్యులతో సమన్వయంతో పని చేయడం, మెడికల్ సర్టిఫికెట్స్ పొందడంలో మెళకువలు, సమస్యలు మొదలగు అంశాలపై వైద్య కళాశాల డాక్టర్ కిషోర్, క్రాంతి కిరణ్ లు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ కేసులు, పిర్యాదులు పెండింగ్ లేకుండా పని చేయాలని, నాణ్యమైన దర్యాప్తు చేయాలన్నారు. మహిళా సంభందిత పిర్యాదులపై త్వరగా, కేసులపై వేగంగా స్పందించాలి అని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని కోరారు. నేరాల నివారణ కోసం జిల్లా వ్యాప్తంగా కార్డన్ అండ్ సెర్చ్ లు, తనిఖీలు, పటిష్టమైన పెట్రోలింగ్, పోలీస్ బీట్స్ నిర్వహించాలని, అనుమానితుల కదలికలు, పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలని తెలిపినారు. అక్రమ రవాణా జరగకుండా చూడాలని అన్నారు. కోర్టు లతో, కోర్టు అధికారులతో సమన్వయంగా పని చేయాలని సూచించారు. సైబర్ మోసాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు. పోలీసు వాహనాల నాణ్యతను పరిశీలించారు, వాహనాలు కడిషన్ లో ఉండాలని తెలిపారు.

**నూతన సాంకేతిక సాధనాలు అందించిన ఎస్పి .**

జిల్లాలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ లకు నూతన కంప్యూటర్స్, ట్యాబ్ లు ఇతర సాంకేతికత సామాగ్రిని ఎస్పి సన్ ప్రీత్ సింగ్ బుధవారం అందించారు.ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడం, కేసుల దర్యాప్తులో వేగంగా పని చేయడం, తనిఖీలు నిర్వహిస్తూ ఎన్ఫోర్స్మెంట్ సమర్ధవంతంగా నిర్వర్తించడం లో భాగంగా రాష్ట్ర డీజీపీ కార్యాలయం నుండి అందిన సాంకేతికత సామాగ్రిని జిల్లా పోలీస్ కార్యాలయం నందు బుధవారం ఎస్పి స్టేషన్ ల ఎస్సై లకు అందించారు.ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పీలు నాగేశ్వరరావు, జనార్ధన్ రెడ్డి, సూర్యాపేట సబ్ డివిజన్ డి.ఎస్.పి రవి, కోదాడ డివిజన్ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి, డి సి ఆర్ బి డి ఎస్ పి మట్టయ్య, ఏ ఆర్ డి ఎస్ పి నరసింహ చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ హరిబాబు, జిల్లాలో ఉన్న సర్కిల్ ఇన్స్పెక్టర్ లు రాజశేఖర్, రజిత రెడ్డి, రాము, రామకృష్ణా రెడ్డి, శ్రీను, రఘువీర్ రెడ్డి, చరమంద రాజు, లక్ష్మీనారాయణ, ఎస్సై లు, డి సి ఆర్ బి సిబ్బంది, ఐటీ కోర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్, సిబ్బంది ఉన్నారు.

# పకడ్బదిగా ప్రారంభమైన ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలు.









### -పలు పరీక్ష కేంద్రాలను సందర్శించిన
### -జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు

సూర్యాపేట ముద్ర ప్రతినిధి

ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు పకడ్బ%శీ%దిగా ప్రారంభం అయినాయని జిల్లా అదనపు కలెక్టర్ అన్నారు. బుధవారం సూర్యాపేట పట్టణం లోని తాళ్లగడ్డ టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ జూనియర్ కాలేజీ,ప్రభుత్వ జూనియర్ కాలేజీ, ప్రతిభ జూనియర్ కాలేజీ, నారాయణ జూనియర్ కాలేజీ పరీక్ష కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరిగిన ఇంటర్ మొదటి సంవత్సరం తెలుగు /సంస్కృతం పరీక్షకి 8779 మందికి గాను 8254 మంది హాజరు అయినారని 525 మంది హాజరు కాలేదని తెలిపారు. విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకి చేరుకోవాలని సూచించారు.

**మధ్యాహ్నా భోజనం పరిశీలన.**

విద్యార్థులకి నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. బుధవారం ఇమంపేట మోడల్ స్కూల్, మైనారిటీ రెసిడెన్సియల్ స్కూల్, సూర్యాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చివ్వేంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి మధ్యాహ్నా భోజనంను పరిశీలించారు.

**ఉపాధి హామీ పనులు పరిశీలన...**

సూర్యాపేట మండలం టేకుమట్ల గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు పరిశీలించారు. పనులు జరిగే చోట త్రాగునీరు,నీడ కొరకు టెంట్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన చిత్తారు సింహాద్రి యాదవ్ 52వ జన్మదిన వేడుకలు







### -సింహాద్రి యాదవ్ జన్మదిన వేడుకలలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్,చిలకల వెంకట నరసయ్య,కనకమేడల సత్యనారాయణ

అక్షర విజేత ఖమ్మం :

అఖిల భారత యాదవ మహాసభ జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ 52వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య మరియు యాదవ సంఘం నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసి భారీ కేక్ కట్ చేసి ఆనందోత్సాహాలు జరుపుకున్నారు. పాల్గొన్న ప్రతివారికి చిత్తారి సింహాద్రి కృతజ్ఞతలు తెలియజేసి, కీర్తిశేషులు అన్నగారు చిత్తారు శ్రీహరి ఆశీస్సులతో అందరి అభినందనలతో, ఇంత ఆనందంగా గడుపుతున్నానని హర్షం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కనకమేడల సత్యనారాయణ, బండారు ప్రభాకర్, పుచ్చకాయల కృష్ణ చేతుల నాగేశ్వరరావు, బమ్మిడి శ్రీను, తెల్లబోయిన రమణ మొ రిమేకల కోటయ్య, వాకదాని కోటేశ్వరరావు, పొదిల సతీష్, మెడిదల మల్లేష్ కనక బండి విజయలక్ష్మి హనుమకొండ రమేష్, లాయర్ శ్రీను,, తోడేటి లింగరాజు, అడపా పుల్లారావు,బి ఎన్. దేవరాజు, తాళ్లూరు చలపతి ఎస్.కె రంజాన్,పసలపూడి రమేష్,కన్నెబోయిన రవి,బానోత్ సుధాకర్, చిత్తారు విశ్వనాథం, తుప్పా తి రవి, వేముల శ్రీను, గోసు రవి రామాచారి,మంద సంజీవరావు,. సుందరయ్య మరియు తదితరులు పాల్గొన్నారు





# ఘణపురం, లింగాపురం పకీర్ టేక్య గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లబి పథకం లబ్ధిదారుల ఇండ్ల శంకుస్థాపనకు హాజరైన టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్

### - బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్,మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు మామిండ్ల ముత్యాల యాదవ్, గోపాల్ రెడ్డి.

అక్షర విజేత మేడ్చల్ జిల్లా బ్యూరో బీ

ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని పేదలకు ఇల్లు కట్టుకోవడానికి బీసీలకు రూ. 5 లక్షలు, ఎస్సీలకు ఆరు లక్షలు మంజూరు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారుల ఇండ్ల శంకుస్థాపన మహోతర కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గం ఘట్కేసర్ మండలంలోని ఘనపూర్ గ్రామ పంచాయతీ, లింగాపురం, ఫకీర్ టేక్య తదితర గ్రామాల్లో సుమారు 70 ఇళ్ల స్థలాలకు ఇండ్ల కు శంకుస్థాపన ఇందులో ఎస్సీలు 31, ఎస్టీలు 22, బీసీలు 16, ఓసి 01, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బి- బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, గోపాల్ రెడ్డి, ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షులు మామిండ్ల ముత్యాల యాదవ్, మున్సిపాలిటీ మాజీ ఛైర్మెన్ మల్లి పావని జంగయ్య యాదవ్, ఘనపూర్ గ్రామ మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, ఘట్కేసర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామంలోని ప్రజలు కాలనీల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కొత్తూరు దేవుడి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మహెూత్సవ జాతరకు వచ్చేభక్తులకు ఆహ్వానం




అక్షర విజేత ములుగు ప్రతినిధి:

ములుగు మండలం,కొత్తూరు గ్రామం నందు దేవుని గుట్టపై గల పురాతనమైన ఆలయంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణ మహెూత్సవ జాతర

బుధవారం నుండి శుక్రవారం వరకు మూడు రోజులపాటు జాతర నిర్వహించేందుకు కొత్తూరు గ్రామ పెద్దలు , శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన పాలక మండలి ఆధ్వర్యంలో వేద బ్రాహ్మనోత్తముల చేత సుముహూర్తాన్ని ఖరారు చేసి నిర్ణయించనైనది. కార్యక్రమ వివరాలు ఈనెల 12 నుండి 14 వరకు స్వామివారికి అభిషేకం పూజా కార్యక్రమాలు గురువారం ఉదయం 11:30 గంటలకు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మహెూత్సవం జరుగును. శుక్రవారం రోజున హెూమం, పూర్ణాహుతి, మొక్కులు సమర్పించుట, బండ్లు తిరుగుట కార్యక్రమాలు నిర్వహించబడును. ఇందుకు సంబంధించిన జాతర పనులను దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు గ్రామస్తుల సహకారంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులను ప్రారంభించడం జరుగుతుందని,జాతరకు భక్తుల సౌకర్యార్థం త్రాగునీటి సదుపాయాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని కొత్తూరు గ్రామం దేవుని గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన పాలకమండలి వారు తెలియజేశారు.

# నాణ్యమైన బంగారాన్ని విక్రయించి వినియోగదారుల మన్ననలు పొందాలి

### -బొడ్రాయిబజార్ లో నూతన భవాని జ్యూయలర్స్ ప్రారంభం



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

నాణ్యమైన బంగారాన్ని విక్రయించి వినియోగదారుల మన్ననలు పొందడమే లక్ష్యంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బొడ్రాయిబజార్లో నూతనంగా భవాని జ్యూయలర్స్ ను ప్రారంభించినట్లు మాజీ కౌన్సిలర్ అన్నేపర్తి రాజేష్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బొడ్రాయిబజార్ లో తాను సొంతంగా నూతనంగా ఏర్పాటు చేసిన భవాని జ్యువెలర్స్ ను ప్రారంబించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తమ దుకాణంల వెండి, బంగారు వస్తువులను నాణ్యతతో తక్కువ తరుగుతో నమ్మకంగా వినియోగదారులకు అందించడం జరుగుతుందన్నారు. పట్టణ ప్రజలు తమ దుకాణాన్ని సందర్శించి ఆధరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సలిగంటి వీరేందర్, మకట్ లాలు, చలపతిరావు, దోసకాయల ఫని నాయుడు, నాగు నాయక్, రవి వర్మ, డాక విజయలక్ష్మి, వెలుగు కలమ్మ, పద్మ, వెంకటేష్, నాగరాజ్,సాయి, నిహాల్, ఉపేందర్, వెంకటాచారి, గుడిసె వెంకన్న, దాసరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు.

### -పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్
### -ఎస్ఐ కూచిపూడి జగదీష్.

అక్షర విజేత తిరుమలాయపాలెం



ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. మండలం లో 2 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఉదయం 8:30 గంటలకే పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. ఆరగంట ముందే కేంద్రాల్లోకి అధికారులు విద్యార్థులను అనుమతించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష నిర్వహించారు. మండలంలో 2 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా అందులో తిరుమలాయపాలెం లో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 125 మంది విద్యార్థులకు గాను 106 మంది విద్యార్థులు ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు హాజరు కాగా 19 మంది గైర్హాజర్ అయ్యారని విద్యాలయ ప్రిన్సిపాల్ ఏసోబు అన్నారు. మరో పరీక్ష కేంద్రమైన పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 174 మంది విద్యార్థులకు గాను ముగ్గురు విద్యార్థులు గైర్హాజర్ అయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు అన్నారు. ముందుగా పరీక్ష కేంద్రం పరిధిలో 144 సెక్షన్ విధించినట్లు ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు. అనంతరం ఆయన పరీక్ష కేంద్రం వద్ద ఎస్సై కూచిపూడి జగదీష్ తన సిబ్బందితో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి పరీక్షా కేంద్రంలోకి విద్యార్థులను,కళాశాల సిబ్బందిని అనుమతించారు. పరిక్షా కేంద్రం పరిధిలో గల జిరాక్స్ కేంద్రాలను కిరాణం దుకాణాలను బంద్ చేయించి, మొబైల్ ఫోన్లు అనుమతించకుండా పకడ్బందీ గా చర్యలు చేపట్టారు.

## మంత్రి సీతక్క ను కలిసిన ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్



**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

రాష్ట్ర మంత్రి సీతక్క ను హైదరాబాద్ లో బుధవారం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్, భూపాలపల్లి జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు పెరుమాండ్ల తిరుపతి గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడంతో పాటు ములుగు జిల్లా, భూపాలపల్లి జిల్లా రైస్ మిల్లర్ల సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. స్పందించిన మంత్రి సీతక్క వెంటనే సివిల్ సప్లై కార్పొరేషన్ కమిషనర్ కు ఫోన్ చేసి మాట్లాడటం జరిగింది. గతంలో మాదిరిగానే బియ్యం డెలివరీలు అయ్యేలా చూడాలని, వేరే జిల్లాలకు బియ్యం డెలివరీలు చేయలేరని పేర్కొన్నారు. అందుకుగాను కమిషనర్ సానుకూలంగా స్పందించడం జరిగిందని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రవీణ్, తిరుపతి గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు సీతక్క కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కోశాధికారి మోహన్ రైస్ మిల్లర్లు వాసుదేవ రెడ్డి మరియు ఆరే విజయేందర్ భూపాల్ పల్లి జిల్లా కార్యదర్శి యంసాని సంతోష్ కోశాధికారి రవీందర్ రెడ్డి ఉపాధ్యక్షులు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## కెరమెరి పోలీస్ స్టేషన్ పరిధిలోని మారుమూల ప్రాంతాలను సందర్శించిన ఆసిఫాబాద్ సబ్ డివిజన్ ఏఎస్పి చిత్తరంజన్ ఐపిఎస్...

**- ప్రజలు మావోయిస్టులకు, అసాంఘిక శక్తులకు సహకరించవద్దు: ఆసిఫాబాద్ సబ్ డివిజన్ ఏఎస్పి చిత్తరంజన్ ఐపిఎస్**



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**

లి కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్ ఆదేశాల మేరకు కెరమెరి మండలంలోని మారూముల ప్రాంతాలైన టోకెన్ మోవడ్, చాల్బాడి పాటా గూడా పిట్టగూడా లో ఆసిఫాబాద్ సబ్ డివిజన్ ఎఎస్పి చిత్తరంజన్ ఐపీఎస్ పర్యటించారు ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూప్రజలు యువత అసాంఘిక శక్తులకు మావోయిస్టులకు అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారికి సహకరించవద్దని అన్నారు యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు రైతులు గంజాయి సాగు చేయరాదని విద్యుత్ తీగలు అమర్చి అటవీ జంతువులను వేటాడడం చేయరాదని అన్నారు మావోయిస్టులు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వివరాలు తెలిస్తే వెంటనే పోలీస్ స్టేషన్లో తెలియజేయాలని అన్నారు ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ఏ సహాయం కావాలన్నా పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని అన్నారు ఈ కార్యక్రమంలో వాంకిడి సిఐ సత్యనారాయణ కేమమేరి ఎస్ఐ విజయ్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## మోటార్ సైకిల్ అదుపుతప్పి చెట్టుకు ఢీకొని ఒక వ్యక్తి మృతి మరొకరికి గాయాలు.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

భువనగిరి శివకుమార్ తండ్రి బీరప్ప వయస్సు 55 సంవత్సరాలు వృత్తి టైలరు, నివాసము అన్మాస్పల్లి గ్రామము కడ్తాల్ మండలం రంగారెడ్డి జిల్లా ఇతడు జమ్మడ రాములుతో కలిసి బుధవారం ఉదయం ఐదు గంటలకు తన యొక్క టీవీఎస్ జూపిటర్ (టీజీ 07 ఎం 5762) పై శివకుమార్ డ్రైవింగ్ చేయుచు ఇబ్రహీంపట్నం మండలం చర్లపటేల్ గూడ నుండి కర్ణం గూడ వైపు అతివేగముగా వెళ్ళుచుండగా మార్గమధ్యంలో కర్ణ గూడ స్మశాన వాటిక దగ్గరకు రాగానే వాళ్లు వెళ్ళుచున్న మోటార్ సైకిల్ అదుపుతప్పి రోడ్డు పక్కన గల చెట్టుకు ఢీ కొట్టుకొనగా బైకు నడుపుతున్న శివకుమార్ నుదుటికి, ముక్కుకు బలమైన రక్త గాయాలై అక్కడికక్కడే చనిపోయినాడు. వెనుకలున్న రాములుకు స్వల్ప గాయాలు అయినాయి. ఇట్టి విషయంలో శివకుమార్ తల్లి ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇబ్రహీంపట్నం సీఐ జగదీశ్వర్ రెడ్డి తెలిపారు.

# కలెక్టరేట్ లో ఉచిత మధ్యాహ్న భోజనాన్ని దివ్యాంగులు ఉపయోగించుకోవాలి..





**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్.**

**-కలెక్టరేట్ లో దివ్యాంగ అర్జీదారులకు ఉచిత మధ్యాహ్న భోజనం.**

**అక్షర విజేత ఖమ్మం**

ఖమ్మం నగరంలోని బుధవారం కలెక్టరేట్ కు వివిధ పనుల నిమిత్తం వచ్చే దివ్యాంగులకు కల్పించిన ఉచిత మధ్యాహ్న భోజన సౌకర్యాన్ని ఉపయోగించు కోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ డి డి సత్యనారాయణ తో కలిసి కలెక్టరేట్ లో దివ్యాంగ అర్జీదారులకు కోసం ఏర్పాటు చేసిన ఉచిత మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ 40 రోజుల క్రితం ప్రజావాణి లో వచ్చిన అభ్యర్థన మేరకు జిల్లా అధికారులతో చర్చించి దివ్యాంగ అర్జీదారులకు ఉచిత మధ్యాహ్న భోజనం కల్పించాలని నిర్ణయానికి వచ్చామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ కు వచ్చే దివ్యాంగులకు ఇది వారి కలెక్టరేట్ అనే భావన కల్పించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ప్రజలందరికి సేవ చేసేందుకే అధికారులు ఉన్నారని, ముఖ్యంగా సమాజంలో వెనుక బడిన వారికి, దివ్యాంగులకి, బలహీన వర్గాల వారికి సహాయం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజావాణి కార్యక్రమం, వివిధ పనులపై ఎప్పుడు కలెక్టరేట్ కు దివ్యాంగులు వచ్చిన క్యాంటీన్ లో ఏర్పాటు చేసిన ఉచిత మధ్యాహ్న భోజనాన్ని ఉపయోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే 3 నెలల కాలంలో ప్రతి దివ్యాంగుడికి తప్పనిసరిగా యూ.డి.ఐ.డి. కార్డు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ లోని క్యాంటీన్ లో సదరం సర్టిఫికెట్, యూ.డి.ఐ.డి. కార్డుతో టోకెన్ పొందిన వారికి ఉచితంగా మధ్యాహ్న భోజనం కల్పిస్తామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ ఖమ్మం నగరానికి కొంత దూరంలో ఉన్న నేపథ్యంలో దివ్యాంగులకు ఇబ్బందులు కలగవద్దని ఈ ఏర్పాటు చేశామని, నాణ్యమైన భోజనాన్ని క్యాంటీన్ ద్వారా అందిస్తున్నామని, ఒక భోజనంపై 80 రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. దివ్యాంగులను అతిథులుగా భావించి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కలెక్టరేట్ కు వచ్చిన దివ్యాంగులందరికి ఉచిత భోజనం అందుతుందని, ఎవరిని తిరస్కరించడం ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వంతోనే సమాజ పురోగతి







**-మహిళా క్రీడలకు అన్ని ఏర్పాట్లు పూర్తి.**

**-మహిళా క్రీడలను ప్రారంభించిన ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

ప్రస్తుత సమాజం ముందుకు పోవాలంటే సమానత అవసరమని, సమాజంలో మహిళలు పురుషులలో విభేదాలు ఉండడం సమాజానికి మంచి కాదని

జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు. ఈ నెల ఎనిమిదిన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్క రించుకొని జిల్లాలో వివిధ శాఖలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో నిర్వహిస్తున్న క్రీడలను బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళా ఉద్యోగులకు 16 రకాల క్రీడలను నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, క్రీడలలో మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. రెండు రోజులపాటు జరిగే క్రీడలను సంబంధిత అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంచడమే కాకుండా మానసిక దృఢత్వాన్ని ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని దీని ద్వారా వివిధ శాఖల మధ్య ఉద్యోగుల మధ్య మంచి సఖ్యత సమన్వయం ఏర్పడతాయని అన్నారు, అంతేకాకుండా ఈ క్రీడా స్ఫూర్తితో మహిళలందరూ వారి శాఖలలో, ఉద్యోగ, వృత్తులలో ఉత్తమ ప్రతిభను కనబరిచి ప్రజలకు పేదవారికి అందివ్వవలసినటువంటి సేవలను ఉత్తమ రీతిలో అందించాలని కోరుతూ ఈ మహిళా దినోత్సవాన్ని స్ఫూర్తిగా తీసుకొని మహిళ లందరూ తమ, తమ వ్యక్తిగత జీవితాలలో కూడా ఒక ఉన్నతమైనటువంటి లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించుట కొరకు ముందుకు సాగాలని సూచించారు.

**నిర్వహించు ఆటలు:**

1. షటిల్ 2. స్కిప్పింగ్ 3. చెస్ 4. క్యారము 5. లెమన్ స్పూన్ 6. గన్ని బ్యాగ్స్ 7. మ్యూజికల్ చైర్ 8. బెలూన్స్ ఆట ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే. శిరీష , టి జి ఓ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ కందుల జీవన్ కుమార్, ట్రెజరర్ ప్రకాష్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ బి లక్ష్మణ నాయక్, జాయింట్ సెక్రెటరీ శైలజ, యశ్వంత్, రఫిక్, టీజీవో బాధ్యులు, మహిళా ఉద్యోగులు అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ సురక్షిత కేంద్రం వైద్య శిబిరం







**-ఆర్బీఓఎల్ సీఈఓ శ్రీనివాస్ రెడ్డి**

**-ఆర్బీఎల్ ఫ్యాక్టరీలో 112 కార్మికులకు ఉచిత మెగా హెల్త్ క్యాంప్**

**అక్షర విజేత, తాండూరు**

తాండూర్ నియోజకవర్గం యాలాల మండలం వైద్య శిబిరాలతో ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ఆర్బీఓఎల్ ఫ్యాక్టరీ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం యాలాల మండలం ఆర్బీఓఎల్ ఫ్యాక్టరీలో సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంపులో ఫ్యాక్టరీలో పనిచేస్తున్న 112 మంది సిబ్బందికి వైద్య పరీక్షలు, వైద్య సేవలు అందించారు. హెచ్ఐవీ, షుగర్, బీపీ తదితర అనారోగ్య సమస్యలకు పరీక్షలు నిర్వహించారు. వారికీ ఐఇసి, అవగాహన కల్పించారు. దీంతో పాటు సంపూర్ణ సురక్ష కేంద్రం సేవలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా (హెచ్ఐవి)ఏవిధంగా వస్తుంది రాదు అనేవిషయాలతో పాటు టోల్ ఫ్రీ 1097 సేవలు టిబి గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిధిగా శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడారు. ఆరోగ్య వైద్య శిబిరాలతో అందరు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాలల ఆరోగ్య కేంద్రం వైద్యులు డా. జగదీశ్వరి, డా. శిరీషా, సంపూర్ణ సురక్ష కేంద్రం కౌన్సిలర్ పర్వతాలు, మేనేజర్ కృష్ణవేణి, శవర్కర్స్, ల్యాబ్ టెక్ నిషియన్స్, ఓఆర్డబ్ల్యూ. ప్రకాష్, అనంతప్ప, ఆర్బీఓఎల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం








**-ఇంటర్ పరీక్షకు మొదటి రోజు 46 మంది గైర్హాజరు**

**-ప్రభుత్వ ప్రైవేటు పరీక్షా కేంద్రాలను పరిశీలించిన డీఎస్పీ బాలకృష్ణారెడ్డి**

అక్షర విజేత, తాండూరు

తాండూరు పట్టణంలో ని ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు.ఆర్టీసీ బస్సులను సమయ అనుకూలంగా నడపాలని విద్యార్థులు విజ్ఞప్తి చేశారు. ఇంటర్ విద్యార్థులకు మొదటి రోజు 46 విద్యార్థుల గైర్హాజరు ఈసారి ఒక్క నిమిషం నిబంధనను నిషేధించి 5 నిమిషాల గ్రేస్ పీరియడ్ రూల్ అమలు చేయడంతో విద్యార్థులు సమయానికి చేరుకున్నారు. ఈ నిబంధనతో విద్యార్థులకు ఎలాంటి ఆలస్యం జరిగిన సంఘటనలు కనిపించలేదు.ఇంటర్ పరీక్షల సందర్భంగా పట్టణంలో 7 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. జనరల్‌కు సంబంధించి తాండూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2, అంబేద్కర్ ఒకేషనల్, భాష్యం కాలేజీ, సింధు బాలికల జూనియర్ కాలేజీ, సిద్దార్థ జూనియర్ కాలేజీలతో పాటు ఒకేషనల్ విభాగంలో హైదరాబాద్ రోడ్డు మార్గంలోని టీఎంఆర్జేసీ, టీఎస్ డబ్ల్యూఆర్ కాలేజీలను కేటాయించారు. తొలిరోజు జనరల్లో 1743 మంది వి ద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 37 మంది గైర్హాజరుతో 1706 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు.ఓకేషనల్ విభాగంలో 593 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 09 మంది గైర్హాజరుతో 584 మంది పరీక్షలు రాశారు. మొత్తంగా మొదటి రోజు 2336 మందిలో 46 మంది గైర్హాజరుతో 2290 మంది విద్యార్థులు పరీక్షలు రాయడం జరిగిందని కస్టోడీయన్లు కృష్ణయ్య, కిష్టప్పలు ఓ ప్రకటనలో తెలిపారు.

అంతకుముందు

**తాండూరు పట్టణంలోని**

ప్రభుత్వ ప్రైవేటు పరీక్షా కేంద్రాలను సందర్శించిన డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, పట్టణ సీఐ సంతోష్ కుమార్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఇలాంటి మాస్ కాపీయింగ్ కు పాల్పడకుండా విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు.అదేవిధంగా పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అసౌకర్యాలు కలవకుండా అన్ని విధాలుగా తెలుగులో తీసుకోవాలని సంబంధించిన పరీక్ష కేంద్రం సిబ్బందికి ఆదేశించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద ఎస్ఐ ర్యాంకు అధికారులు, సిబ్బందిని బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పరీక్షలు ప్రశాంతగా జరిగేలా 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.

# ఎస్ఎస్ సి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టండి.






**-పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్ లు, ఎలక్ట్రానిక్ పరికారాలకు అనుమతి లేదు.**

**-ములుగు జిల్లా అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి.**

అక్షర విజేత ములుగు ప్రతినిధి:

ములుగు జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి. సంబంధిత అధికారులను ఆదేశించారు.

బుదవారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో పదవ తరగతి వార్షిక పరీక్షల ఏర్పాట్లపై విద్యా, రెవెన్యూ, పోలీస్, వైద్య, పోస్టల్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మార్చ్ 21 నుంచి, ఏప్రిల్ 4 వ తేదీ వరకు జరిగే పదవ తరగతి వార్షిక పరీక్షలకు 21 సెంటర్లలో మొత్తం 3134 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు అయన పేర్కొన్నారు. ఉదయం 9:30 గంటల నుంచి 12:30 గంటల వరకు పరీక్షలు జరుగుతా యన్నారు. ఒక్కో పరీక్ష కేంద్రానికి ఒకరు చొప్పున సిట్టింగ్ స్క్వాడ్ లు, అలాగే చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్ట్మెంటల్ అధికారులను నియమించామన్నారు. అదేవిదంగా ఏర్పాటు చేసే 2 రూట్లలో రూట్ అధికారులను కేటాయించామని వెల్లడించారు. పరీక్షల నిర్వహణలో భాగంగా విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి ముందుగా శిక్షణ ఇవ్వాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లను అనుమతించరాదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు.

పరీక్షలు జరిగే సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను ముందుగా మూసివేయా లన్నారు. పరీక్ష కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా పరీక్ష కేంద్రాలలో నిరంతర విద్యుత్, తాగునీరు ఉండేలా చూడాలని మూత్రశాలల సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రశ్నాపత్రాలను పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో పరీక్షా కేంద్రాలకు తరలించాలని అన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను ఆయన కోరారు. విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్, పెన్, పెన్సిల్, రబ్బర్, హల్ టికెట్లను మాత్రమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించా లన్నారు. ప్రతి సెంటర్ కు ఇద్దరు కానిస్టేబుళ్ళతో తప్పక బందోబస్తు నిర్వహించా లన్నారు. వేసవి దృష్ట్యా అన్ని కేంద్రాల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్ లో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉండాలని, ఆశా వర్కర్ లను నియమించాలన్నారు.పరీక్ష రాసే విద్యార్థుల గదుల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకో వాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని అన్నారు.అదేవిదంగా పరీక్షా కేంద్రాల్లో ఎక్కడా కూడా మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సు సౌకర్యం కల్పించాలని, అలాగే విద్యార్థులకోసం ఎస్ ఎస్ సి ఎగ్జామ్స్ ప్రత్యేక బస్సులు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు .పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పని తీరును ఎప్పడికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ సమావేశం లో అడిష్నల్ ఎస్.పి. సదానందం, డి ఎం హెచ్ ఓ గోపాల్ రావు,విద్యుత్ శాఖ డి ఈ నాగేశ్వర రావు, ఏ ఎం వి ఐ వినోద్ రెడ్డి, ఆర్టీసి కంట్రోల్ మోహన్, ఎస్ టి ఓ సురేష్, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ సురేందర్, ప్రభుత్వ పరీక్షల సహాయ నియంత్రణాధికారి జయదేవ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెండు కండ్ల సిద్ధాంతం అని చంద్రబాబు ఏపీ వైపే చూస్తున్నారు

**- విశాఖ ఉక్కుక్కు కేసీఆర్ మద్దతిచ్చారు.**

**- ఆదిలాబాద్ సిమెంట్ ఫ్యాక్టరీకి మద్దతివ్వండి : సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు**

సిద్దిపేట తెలంగాణ ప్రాజెక్టులను తాను ఎప్పుడూ అడ్డుకోలేదని చెబుతున్న ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు.. గోదావరి జలాలపై తెలంగాణ నిర్మిస్తున్న ప్రాజెక్టులకు అనుకూలమని కేంద్రానికి, సీడబ్ల్యూసీకి లేఖలు రాయాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు కోరారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ.. గోదావరి జలాలపై నిర్మిస్తున్న సమ్మక్క సాగర్, సీతమ్మ సాగర్, వార్ధా ప్రాజెక్టు, కాళేశ్వరం మూడో టీఎంసీ నిర్మాణాలకు తాము అనుకూలంగా ఉన్నామని, పాలమూరు -ఎత్తిపోతలు, దిండి ఎత్తిపోతలకు, కల్వకుర్తికి 40 టీఎంసీల నీటి కేటాయింపునకు అనుకూలమని చెప్పాలని చంద్రబాబును కోరారు. కానీ, 2018 జూన్ 13న అప్పుడు ఏపీ సీఎంగా ఉన్న చంద్రబాబు నాయుడు కాళేశ్వరం



ప్రాజెక్టును ఆపాలని, అనుమతులు నిలిపివేయాలని కేంద్రానికి లేఖ రాసినట్టు గుర్తు చేశారు. 2016 ఏప్రిల్ 24న పాలమూరు, దిండి ఎత్తిపోతల పథకాన్ని నిరసిస్తూ అప్పటి కేంద్ర మంత్రి ఉమాభారతికి స్వయంగా లేఖ రాశారని, అదే సంవత్సరం ఫిబ్రవరి 8న కూడా పాలమూరు, దిండి, కల్వకుర్తి ఎత్తిపోతలకు నిరసనగా లేఖలు రాశారని తెలిపారు. తెలంగాణ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా డజన్ల కొద్ది లేఖలను చంద్రబాబు నాయుడు కేంద్రానికి పంపించారన్నారు.

**బీజేపీ అండతో నీటి దోపిడీ**

ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీల నీటిని తీసుకోవాల్సి ఉండగా ఇప్పటివరకు 657 టీఎంసీల నీటిని తీసుకుపోయారని, తెలంగాణకు 314 టీఎంసీల నీటి కేటాయింపులు ఉన్నప్పటికీ 220 టీఎంసీలు మాత్రమే వాడుకున్నట్టు హరీశ్‌రావు తెలిపారు. అక్రమంగా నీటిని తరలించుకు పోవడం వల్ల తెలంగాణలో సాగు, తాగునీటికి ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత అనేక డీపీఆర్ఆర్‌లు వాపస్ వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మన సీఎం రేవంత్ రెడ్డికి వీటి మీద మోడీతో మాట్లాడే దమ్ము, తన గురువు చంద్రబాబుతో మాట్లాడే ధైర్యం లేదన్నారు.

**రెండు కండ్ల సిద్ధాంతం ఎక్కడ..?**

కేంద్ర ప్రభుత్వం చంద్రబాబు చేతుల్లో ఉండటంతో ఏపీకి బడ్జెట్లో నిధులు తెచ్చుకున్నారని, తెలంగాణకు గుండు సున్నా వచ్చిందని, రెండు కండ్ల సిద్ధాంతం అంటున్న చంద్రబాబు తెలంగాణ కోసం ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. విశాఖ ఉక్కు ఉద్యమానికి కేసీఆర్ మద్దతు ఇచ్చారని, ఆదిలాబాద్ సిమెంట్ ఫ్యాక్టరీని తుక్కు కింద అమ్ముతున్నారని, దానిని తెరిపించడానికి చంద్రబాబు మద్దతు ఇవ్వాలని కోరారు. ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే మాట్లాడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు, రైతన్నల కోసం తాము గొంతెత్తి మాట్లాడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ వారి ఆధ్వర్యంలో క్రీడా సామాగ్రి పంపిణీ...




అక్షర విజేత:రఘునాథపల్లి

లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ క్లబ్ అధ్యక్షుడు కందుల అనిల్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జి ఎస్ టీ కోర్డినేటర్ లయన్ రేవూరి రమణ రెడ్డి హాజరైనారు. వారి సహకారంతో... రఘునాథపల్లి ఉన్నత పాఠశాలకు క్రీడా సామాగ్రి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లియో కోఆర్డినేటర్ సుభాష్, క్లబ్ కార్యదర్శి కరీం కొండ ప్రదీప్, కోశాధికారి కోళ్ల రాజు గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపేందర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముపిపట్ల విజయ్ కీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాజయ్య



అక్షర విజేత:రఘునాథపల్లి:

జనగామ వ్యవసాయ, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్. బీఆర్ఎస్ రఘునాథపల్లి మండల కోఆర్డినేటర్ ముసిపట్ల విజయ్ జన్మదినం సందర్భంగా ఆయనకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పుష్పగుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ పోషల్ మీడియా నియోజకవర్గ నాయకురాలు తిప్పారపు రమ్య జన్మదినం సందర్భంగా ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో జడ్పీ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ మారపాక రవి, మాజీ జడ్పీటీసీ బానోతు శారత, మాజీ ఎం పీపీ వై.కుమార్ గౌడ్, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్**

**-కడియం రాజీనామా చేసి నీతి నిజాయితి నిరూపించుకోవాలి.**

**-మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**




అక్షర విజేత:రఘునాథపల్లి:

గడచిన 14 నెలలుగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు. మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుందని తెలంగాణ తొలి ఉపముఖ్యమంత్రి, స్టేషనఘనపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. బుధవారం రఘునాథపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ తాటికొండ రాజయ్య పాల్గొని మాట్లాడుతూ రైతులకు సరైన కాలంలో నీళ్లు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వం : ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తుందని అన్నారు. కడియం శ్రీహరి కేవలం మాటలకే పరిమితం అవుతూ రూ. 1000 కోట్లు అని మాయ మాటలు చెపుతూ ఏక్కడ కూడా తట్టెడు మట్టి కూడా ఇప్పటివరకు తీయలేదని అన్నారు. వి లువలు మాట్లాడే కడియం శ్రీహరి ఏమాత్రం రాజ్యాంగ విలువలు ఉంటే వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తిరిగి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి గెలిచి ఆయన నీతి నిజాయితీ నిరూపించుకోవాలి అన్నారు. ఏప్రిల్ నెలలో టిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా రజత జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఇప్పటికి కేసీఆర్ పిలుపునిచ్చారని అన్నారు. అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీ మెంబర్షిప్ కూడా మళ్లీ ప్రారంభించి మెంబర్షిప్ పూర్తయిన తర్వాత గ్రామస్థాయి నుంచి నియోజకవర్గస్థాయి రాష్ట్రస్థాయి వరకు మళ్లీ కొత్తగా కమిటీలు ఏర్పరచుకోబడతాయని అన్నారు. కాబట్టి పత్తి ఒక్కరూ ప్రతిపక్షంగా, ప్రజల పక్షాన పోరాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలకు కూడా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జడ్పీ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ మారపాక రవి. మాజీ జడ్పీటీసీ బానోతు శారతబీ మ్యాట్ ఎంపీపీ వై.కుమార్ గౌడ్, జిల్లా నాయకులు, జిల్లా యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.